RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:97 THURSDAY ,SEPTEMBER 17,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :97 గురువారం, సెప్టెంబర్ 17, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కేసీఆర్ ఫాంహౌస్ భూములపై విచారణ..

# 30 రోజుల్లో నివేదిక:



### రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన

ఫామ్‌హౌస్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆరోపణ

నెల రోజుల్లో విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచన

ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచుతామని సీఎం ప్రకటన

కల్వకుంట్ల కుటుంబానికి 439 ఎకరాలు ఉన్నాయని వెల్లడి

తెలంగాణ పత్రిక:మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. బుధవారం శాసనసభలో మాట్లాడిన ఆయన, ఈ విచారణను 30 రోజుల్లోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కేసీఆర్‌కు 700 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందో లేదో నిగ్గుతేల్చాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ విషయాన్ని కేసీఆర్ ఎందుకు వెల్లడించలేదని ఆయన ప్రశ్నించారు. విచారణలో ఆ భూమి ప్రభుత్వానిదని తేలితే, దాన్ని నిరుపేదలకు పంచిపెడతామని సభలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కుటుంబానికి ఉన్న భూముల వివరాలను కూడా రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ కుటుంబానికి సిద్దిపేటలో 67.5 ఎకరాలు, కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు, హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు

- మిగతా2లో

## కోటి ఎకరాలు కాదు.. కేవలం 3.60 లక్షల ఎకరాలే నిషేధిత జాబితాలో ఉన్నాయి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



•22ఏ నిషేధిత భూముల జాబితాపై బీఆర్ఎస్ అసత్యాలు మాట్లాడుతోందన్న ఆది శ్రీనివాస్

•బీఆర్ఎస్ పాలనలోని తప్పిదాలను సరిదిద్దుతుంటే ఓర్వలేకపోతున్నారని మండిపాటు

•మాక్ అసెంబ్లీ పేరుతో బీఆర్ఎస్ నాటకాలు ఆడుతోందని విమర్శ

2

## మక్కాపై డ్రోన్ దాడి యత్నం.. స్పందించిన భారత్



•మక్కా సమీపంలో డ్రోన్ దాడి యత్నంపై భారత్ ఆందోళన

•దాడిని విజయవంతంగా తిప్పికొట్టిన సౌదీ అరేబియా

•ఇది ఉగ్రచర్యేనని, రెచ్చగొట్టే ప్రయత్నమని సౌదీ ప్రకటన

•సౌదీ సార్వభౌమాధికారంపై దాడులను ఖండించిన భారత్

2

## పార్కింగ్ లాట్‌లో కూలిన హెలికాప్టర్.. ముగ్గురి దుర్మరణం



•అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో ఘటన

•మృతుల్లో ఒకరు పాదచారి.. మరొకరికి గాయాలు

•న్యూస్ ఛానల్‌కు చెందిన హెలికాప్టర్‌గా గుర్తింపు

•ప్రమాద కారణాలపై విచారణకు ఆదేశం

- మిగతా2లో

## సిరిసిల్లలో పొలిటికల్ హీట్ కేటీఆర్ కోటలో రేవంత్ రెడ్డి పర్యటనపై తీవ్ర ఉత్కంఠ.!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

కేటీఆర్ అడ్డాగా ఉన్న సిరిసిల్ల నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి పర్యటనపై రోజురోజుకూ ఆసక్తికరమైన రాజకీయ చర్చ సాగుతోంది. దాదాపు డెబ్బై శాతానికి పైగా జనాభా కలిగిన పద్మశాలి సమాజం, చేనేత మరియు పవర్లూమ్ రంగాలు ప్రధాన ఓటు బ్యాంకుగా ఉన్న ఈ ప్రాంతంలో ముఖ్యమంత్రి ఏం మాట్లాడబోతున్నారు మరియు ఏ హామీలు ఇవ్వనున్నారు అనే అంశం స్థానికంగా తీవ్ర



## హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు..

# పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు

•అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై ప్రశ్నలు•పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై నకిలీ ఎన్‌ఓసీ ఆరోపణ•గంగుల కమలాకర్ భూములపైనా మంత్రి వ్యాఖ్యలు•22ఏలో నాలుగు లక్షల ఎకరాలే పట్టా భూములని వెల్లడి•47,440 ఎకరాలు తగ్గించినట్లు ప్రభుత్వం వెల్లడి



తెలంగాణపత్రిక: మాజీమంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శ లు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేష న్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు హరీశ్ రావు మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. "అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది

- మిగతా2లో

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆ ఇద్దరూ మళ్లీ అధికారంలోకి తెస్తారు

-రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ మధ్య పూర్తి సమన్వయం ఉందన్న శ్రీధర్ బాబు

-రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ గెలుస్తుందని వ్యాఖ్య

-అసెంబ్లీని సుదీర్ఘంగా నిర్వహించడం బీఆర్ఎస్ నేతలకు నచ్చదని విమర్శ



తెలంగాణ పత్రిక: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య అత్యుత్తమ పరిపాలనా, రాజకీయ సమన్వయం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విజన్, పార్టీ నిర్మాణం ఒకే

- మిగతా2లో

## అంతా అబద్ధం.. రేవంత్ రెడ్డి ఆరోపణలకు కవిత కౌంటర్

ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని సవాల్

•తనతో పాటు పలువురి ఆస్తులపైనా సీబీఐ విచారణకు డిమాండ్

•అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఎదురుదాడి

•గుంపు మేస్త్రీ, గుంటనక్క కలిసే ఉన్నారని కవిత విమర్శ

•ముఖ్యమంత్రిపై తమకు నమ్మకం లేదని వ్యాఖ్య



తెలంగాణ పత్రిక: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన భూ ఆరోపణలపై తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తీవ్రంగా స్పందించారు. తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల కంటే ఒక్క గజం భూమి అదనంగా ఉన్నట్లు నిరూపించినా, ఆ భూమిని ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె సవాల్ విసిరారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేశారని, ఆయన మాటలపై తమకు విశ్వాసం లేదని స్పష్టం చేశారు.

ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆమె డిమాండ్ చేశారు. కేవలం తనపైనే కాకుండా, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన 'గుంటనక్క'తో పాటు కేసీఆర్

- మిగతా2లో

## సెప్టెంబర్ 17 వేడుకలు: కేంద్ర ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి.. రాష్ట్ర కార్యక్రమానికి రేవంత్ రెడ్డి

•సెప్టెంబర్ 17న కేంద్రం, రాష్ట్రం వేర్వేరు పేర్లతో వేడుకలు

•కేంద్ర విమోచన వేడుకలకు అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

•సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ

•రాష్ట్రంలో 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహణ

•సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వేడుకలు



తెలంగాణ పత్రిక: తెలంగాణలో సెక్షన్ 22ఏ నిషేధిత భూముల జాబితాపై బీఆర్ఎస్ పార్టీ వచ్చి అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయి లో ధ్వజమెత్తారు. శాసనసభ మీడియా పాయి ంట్ వద్ద మాట్లాడిన ఆయన, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్ ద్వారా కొందరు నేతలు భూదోపిడీకి పాల్పడ్డారని

- మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

# కేసీఆర్ ఫాంహౌస్ భూములపై విచారణ.. 30 రోజుల్లో నివేదిక: రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన

కేసీఆర్‌కు 700 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందో లేదో నిగ్గుతేల్చాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ విషయాన్ని కేసీఆర్ ఎందుకు వెల్లడించలేదని ఆయన ప్రశ్నించారు. విచారణలో ఆ భూమి ప్రభుత్వానిదని తేలితే, దాన్ని నిరుపేదలకు పంచిపెడతామని సభలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కుటుంబానికి ఉన్న భూముల వివరాలను కూడా రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ కుటుంబానికి సిద్దిపేటలో 67.5 ఎకరాలు, కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు, హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. తొమ్మిది జిల్లాల పరిధిలోని 24 మండలాల్లో కల్వకుంట్ల కుటుంబానికి మొత్తం 439 ఎకరాల భూమి ఉందని ఆయన పేర్కొన్నారు. జోగినపల్లి సంతోష్ కుమార్ కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్ రావుకు 52 ఎకరాలు, కొండల్ రావుకు 48 ఎకరాల భూమి ఉందని వెల్లడించారు. కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్‌పై తాను బాంబులు ఎందుకు వేస్తానని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. నేనేమైనా బిన్ లాడెన్‌నా అని ఆయన ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. అదే సమయంలో, ఎల్బీనగర్ పరిధిలోని జీవో 118 కింద ఉన్న భూముల క్రమబద్ధీకరణపై కూడా సీఎం కీలక ప్రకటన చేశారు. ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్న సుమారు 9,500 మందికి త్వరలోనే శుభవార్త అందిస్తామని ఆయన హామీ.

# సెప్టెంబర్ 17 వేడుకలు: కేంద్ర ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి.. రాష్ట్ర కార్యక్రమానికి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలకు ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, సీఏపీఎఫ్ బలగాల పరేడ్‌ను పరిశీలించనున్నారు. గత కొన్నేళ్లుగా సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వహిస్తోంది. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ తదితరులు కార్యక్రమానికి హాజరుకానున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రజాప్రతినిధులు జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. ఈ రోజును ఏ పేరుతో నిర్వహించాలన్న దానిపై తెలంగాణలో కొన్నేళ్లుగా రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022, 2023లో 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా నిర్వహించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నుంచి 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'గా వేడుకలు నిర్వహిస్తోంది.

## హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు'.. పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు

మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు హరీశ్‌రావు మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. "అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?" అని హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్‌ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్‌ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు. 22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు.

# కోటి ఎకరాలు కాదు.. కేవలం 3.60 లక్షల ఎకరాలే నిషేధిత జాబితాలో ఉన్నాయి: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

తెలంగాణలో సెక్షన్ 22ఏ నిషేధిత భూముల జాబితాపై బీఆర్ఎస్ పార్టీ పచ్చి అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శాసనసభ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్ ద్వారా కొందరు నేతలు భూ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. ఆనాటి పాలకులు చేసిన చారిత్రక తప్పిదాలను ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో సరిదిద్దుతుంటే ఓర్వలేక నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏకంగా కోటి ఎకరాల భూములను 22ఏ జాబితాలో చేర్చారంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన ఖండించారు. వాస్తవానికి హైకోర్టు ఆదేశాలు, తీవ్రమైన న్యాయపరమైన వివాదాలు ఉన్న కేవలం 3.60 లక్షల ఎకరాల భూములను మాత్రమే నిబంధనల ప్రకారం నిషేధిత జాబితాలో ఉంచినట్లు స్పష్టం చేశారు. అధికారుల తప్పిదం వల్ల ఎక్కడైనా చిన్నపాటి లోపాలు తలెత్తితే వాటిని ప్రభుత్వం వెంటనే సరిదిద్దుతోందని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే సభకు హాజరుకాకుండా 'మాక్ అసెంబ్లీ'ల పేరుతో నాటకాలు ఆడటం బీఆర్ఎస్ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. సభాపతిని, దళిత వర్గాలను, విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అవమానిస్తూ ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. గత పదేళ్లలో ధరణి అడ్డం పెట్టుకుని జరిగిన భూ దారుణాలను త్వరలోనే ఆధారాలతో సహా అసెంబ్లీ వేదికగా బట్టబయలు చేస్తామని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

## సిరిసిల్లలో పొలిటికల్ హీట్ కేటీఆర్ కోటలో రేవంత్ రెడ్డి పర్యటనపై తీవ్ర ఉత్కంఠ.!

కేటీఆర్ అడ్డాగా ఉన్న సిరిసిల్ల నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి పర్యటనపై రోజురోజుకూ ఆసక్తికరమైన రాజకీయ చర్చ సాగుతోంది. దాదాపు డెబ్బై శాతానికి పైగా జనాభా కలిగిన పద్మశాలి సమాజం, చేనేత మరియు పవర్లూమ్ రంగాలు ప్రధాన ఓటు బ్యాంకుగా ఉన్న ఈ ప్రాంతంలో ముఖ్యమంత్రి ఏం మాట్లాడబోతున్నారు మరియు ఏ హామీలు ఇవ్వనున్నారు అనే అంశం స్థానికంగా తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. బిసి వర్గాల సంక్షేమం మరియు పద్మశాలి సామాజిక వర్గానికి రాజకీయంగా తగిన గుర్తింపు ఇవ్వడంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించింది. రాబోయే నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ వర్గానికి ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించే దిశగా కీలక ప్రకటనలు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. సిరిసిల్ల ప్రాంతంలో బలమైన పద్మశాలి నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బిఆర్ఎస్ ఓటు బ్యాంకును దెబ్బతీయాలని కాంగ్రెస్ వ్యూహరచన చేస్తోంది. మరోవైపు సిరిసిల్ల నేత కార్మికులను ఆదుకునేందుకు ఆర్థిక సహాయం, రుణమాఫీ, నూలు రాయితీలు మరియు మహిళా సంఘాల ద్వారా చీరల ఆర్డర్ల కేటాయింపులపై స్పష్టమైన హామీలను ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. గత బిఆర్ఎస్ పాలనలో నేత కార్మికుల విషయంలో జరిగిన లోపాలను ఎత్తిచూపుతూ, ప్రస్తుత ప్రభుత్వం చేనేత రంగానికి అండగా నిలుస్తుందని చాటిచెప్పే ప్రయత్నం సీఎం చేయనున్నారు. నకిరేకల్ వేదికగా విసిరిన సవాల్‌కు అనుగుణంగా, సిరిసిల్లకు నేరుగా వచ్చి రాజకీయ బహిరంగ సభ నిర్వహించడం ద్వారా ప్రతిపక్షాలకు గట్టి సంకేతం పంపాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. కేవలం రాజకీయ విమర్శలే కాకుండా నేతన్నలకు భరోసా నిచ్చే ప్యాకేజీలు, రాజకీయ పదవుల హామీలను ప్రకటిస్తేనే ఈ పర్యటన కాంగ్రెస్‌కు రాజకీయంగా లబ్ధి చేకూరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## పార్కింగ్ లాట్‌లో కూలిన హెలికాప్టర్.. ముగ్గురి దుర్మరణం

అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో మంగళవారం రాత్రి ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. చాట్స్‌వర్త్ ప్రాంతంలోని ఓ పార్కింగ్ లాట్‌లో హెలికాప్టర్ కుప్పకూలడంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడగా, అతడిని ఆసుపత్రికి తరలించారు. ఈ వివరాలను లాస్ ఏంజిల్స్ ఫైర్ డిపార్ట్‌మెంట్ (ఎల్ఏఎఫ్‌డీ) ధ్రువీకరించింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటల సమయంలో మేసన్ అవెన్యూలోని వాణిజ్య భవనాల మధ్య ఉన్న పార్కింగ్ స్థలంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. హెలికాప్టర్ నేలను ఢీకొట్టగానే పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో అక్కడ పార్క్ చేసి ఉన్న నాలుగు వాహనాలు, రెండు కార్గో కంటైనర్లు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న 50 మందికి పైగా అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారు. మృతుల్లో ఒకరు ప్రమాద సమయంలో పార్కింగ్ లాట్‌లో నడుచుకుంటూ వెళ్తున్న పాదచారి అని ఎల్ఏఎఫ్‌డీ కెప్టెన్ బ్రాండెన్ సిల్వర్‌మాన్ తెలిపారు. మిగిలిన ఇద్దరు హెలికాప్టర్‌లోని సిబ్బంది అయి ఉండవచ్చని భావిస్తున్నారు. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో ఎంతమంది ఉన్నారనే దానిపై అధికారులు స్పష్టత ఇవ్వలేదు. స్థానిక మీడియా కథనాల ప్రకారం, ఈ హెలికాప్టర్ ప్రముఖ న్యూస్ ఛానల్ ఎన్‌బీసీ4కు చెందిన యూరోకాప్టర్ ఎూ350 దీ2 మోడల్‌గా గుర్తించారు. సమీపంలో ఒక మెట్రో బస్సు, కారు ఢీకొన్న మరో ప్రమాదాన్ని కవర్ చేయడానికి వెళ్తుండగా ఈ విషాదం జరిగింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఇప్పటికే సమీపంలో ఉండటంతో వేగంగా సహాయక చర్యలు చేపట్టగలిగారు. ప్రమాదానికి గల కారణాలపై జాతీయ రవాణా భద్రతా బోర్డు, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ విచారణ చేపట్టనున్నాయి. ఈ ఘటనపై లాస్ ఏంజిల్స్ మేయర్ కరెన్ బాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆమె ప్రగాఢ సంతాపం తెలిపారు.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆ ఇద్దరూ మళ్లీ అధికారంలోకి తెస్తారు: శ్రీధర్ బాబు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య అత్యుత్తమ పరిపాలనా, రాజకీయ సమన్వయం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విజన్, పార్టీ నిర్మాణం ఒకే దిశలో పయనిస్తున్నాయని, రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తిరిగి ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో చర్చించాలనే తాము భావించామని... అయితే సభకు ముఖం చాటేసే వ్యూహంతోనే కావాలని గందరగోళం సృష్టించి వారు సభ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు శాసనసభ ప్రజాస్వామ్య నియమావళి, సభ నిర్వహణ అస్సలు నచ్చవని విమర్శించారు. తమ పదేళ్ల పాలనలో అసెంబ్లీని అతి తక్కువ రోజులు నడిపిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా సుదీర్ఘంగా సభను నిర్వహిస్తుంటే తట్టుకోలేక పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. సభాపతి స్థానాన్ని అవమానిస్తూ, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచేందుకు బీఆర్ఎస్ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలిచేస్తోందని శ్రీధర్ బాబు దుయ్యబట్టారు.

## అంతా అబద్ధం.. రేవంత్ రెడ్డి ఆరోపణలకు కవిత కౌంటర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన భూ ఆరోపణలపై తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తీవ్రంగా స్పందించారు. తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల కంటే ఒక్క గజం భూమి అదనంగా ఉన్నట్లు నిరూపించినా, ఆ భూమిని ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె సవాల్ విసిరారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేశారని, ఆయన మాటలపై తమకు విశ్వాసం లేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆమె డిమాండ్ చేశారు. కేవలం తనపైనే కాకుండా, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన 'గుంటనక్క'తో పాటు కేసీఆర్ ఫాంహౌస్‌లోని సీఎం గూఢచారి, నవీన్ రావు, కొండల్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రతిమ శ్రీనివాస్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులందరి భూములపై సమగ్ర విచారణ జరిపించాలని కవిత డిమాండ్ చేశారు. 'గుంపు మేస్త్రీ – గుంటనక్క' ముమ్మాటికీ కలిసే ఉన్నారని ఈ సందర్భంగా కవిత వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కానీ, ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించిన దానికంటే గజం భూమి అదనంగా ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు, కవిత సవాల్‌తో రాష్ట్ర రాజకీయాల్లో భూముల వివాదం మరింత వేడెక్కింది.

## మక్కాపై డ్రోన్ దాడి యత్నం.. స్పందించిన భారత్

సౌదీ అరేబియాలోని మక్కా సమీపంలో చోటుచేసుకున్న డ్రోన్ దాడి యత్నాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. సౌదీ అరేబియా రక్షణ దళాలు ఈ దాడిని సమర్థవంతంగా తిప్పికొట్టడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూనే, ఆ ప్రాంతంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఇటువంటి చర్యలు ఆందోళనకరమని భారత విదేశాంగ శాఖ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ సందర్భంగా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, "ప్రపంచవ్యాప్తంగా ముస్లింలకు మక్కా అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం. అలాంటి పవిత్ర ప్రదేశాన్ని లక్ష్యంగా చేసుకుని దాడికి యత్నించడం అత్యంత ఆందోళనకరమైన విషయం" అని వ్యాఖ్యానించారు. సౌదీ అరేబియా సార్వభౌమాధికారానికి భంగం కలిగించేలా, పౌరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా సాగుతున్న ఈ దాడులను భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఆయన స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం త్వరితగతిన నెలకొనాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. సెప్టెంబర్ 15వ తేదీ సాయంత్రం హౌతీ తిరుగుబాటుదారులు ప్రయోగించిన డ్రోన్‌ను సౌదీ వైమానిక దళాలు ప్రాథమిక దశలోనే గుర్తించాయి. మక్కా నగరంలోని నిషిద్ధ గగనతలంలోకి అది ప్రవేశించకముందే గాలిలోనే అడ్డగించి ధ్వంసం చేశాయి. ఈ హేయమైన చర్యను సౌదీ సంకీర్ణ దళాల ప్రతినిధి మేజర్ జనరల్ తుర్కి అల్ మల్కి తీవ్రంగా పరిగణిస్తూ, ఇదొక ప్రణాళికాబద్ధమైన ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. ఉమ్రా యాత్రికులను భయభ్రాంతులకు గురిచేయడంతో పాటు ముస్లింల మతపరమైన మనోభావాలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. రెండు పవిత్ర మసీదుల భద్రత తమకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, దీనికి విఘాతం కలిగించే హౌతీలపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. 2017లో బాలిస్టిక్ క్షిపణితో దాడి చేసిన తర్వాత, మక్కాను లక్ష్యంగా చేసుకోవడం ఇది రెండోసారి అని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# స్మశాన వాటికకు దారి ఏది

**-ముళ్ల కంపలు, గుంతల రోడ్ల మధ్య సంగంపల్లి గ్రామస్తుల అంతిమయాత్రలు**

**జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 16**

జగిత్యాల రూరల్ మండలం సంగంపల్లి గ్రామంలో ఎవరైనా మృతి చెందితే వారి అంతిమయాత్ర సైతం సాఫీగా సాగని దుస్థితి నెలకొంది. గ్రామంలోని స్మశాన వాటికకు వెళ్లే రహదారి అధ్వాన్నంగా ఉండటంతో మృతదేహాన్ని తరలించేందుకు కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్మశాన వాటికకు వెళ్లే దారిలో ముళ్ల కంపలు,రాళ్లు,గుంతలు, బురద ఉండటంతో నడిచి వెళ్లడం కూడా కష్టంగా మారిందని చెబుతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని గ్రామస్తులు అంటున్నారు.రహదారి సౌకర్యం



సరిగా లేకపోవడంతో కొన్ని సందర్భాల్లో ట్రాక్టర్‌లోనే మృతదేహాన్ని తరలించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు పేర్కొంటున్నారు. అంతిమ యాత్రలో పాల్గొనే బంధువులు బురద, రాళ్ల మధ్య మృతదేహాన్ని మోస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాలి**

ప్రజల జీవితంలో అత్యంత విషాదకరమైన సమయంలోనైనా కనీస రహదారి సౌకర్యం లేకపోవడం



బాధాకరమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. స్మశాన వాటికకు వెళ్లే రహదారిని వెంటనే పరిశీలించి, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ అధికారులు, ఎమ్మెల్యే, ఎంపీ వెంటనే స్పందించి సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి స్మశాన వాటికకు సౌకర్యవంతమైన రహదారి ఏర్పాటు చేయాలని సంగంపల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# సాయిధ పోరాట వారోత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయండి

**-అమరుల త్యాగాలే ఎర్రజెండ చరిత్రకు ప్రాణాధారం**

**-సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ**

**పాలకుర్తి,సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక):**

వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులను అవమానపరిచే మతోన్మాద వక్రీకరణ శక్తుల కుట్రలను తిప్పికొట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య పిలుపునిచ్చారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో వీరనారి ఐలమ్మ చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల బహిరంగ సభ కరపత్రాన్ని సిపిఎం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన వీరుల వారసత్వాన్ని సిపిఎం పార్టీ ప్రజా



ఉద్యమాల ద్వారా కొనసాగిస్తుందని అన్నారు. నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి రజాకార్లను ఎదుర్కొని దోపిడి దారుల బానిసత్వాన్ని చెరిపేసిన వీరులు తెలంగాణకు గర్వకారణం అని గుర్తు చేశారు. సాయిధ పోరాటంలో 4000 మంది అమరులై 10 లక్షల ఎకరాల భూమి పంచిన చరిత్ర ఎర్రజెండదేనని వారు తెలిపారు, నేటికీ దేశంలో పేదరికం తిండి గూడు లేని ప్రజలు అనేకంగా ఉన్నారని పేదల రాజ్యం రావాలంటే ఎర్రజెండా అధికారంలోకి వస్తేనే సాధ్యపడుతుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని కష్టజీవుల రాజ్యమే ఎర్రజెండా రాజ్యమని సిపిఎం పోరాటంలో ప్రజలు ఐక్యంగా ముందుండాలని పిలుపునిచ్చారు. ఈనెల 17న జిల్లా కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం గారు, హాజరవుతున్నట్లు తెలిపారు, బహిరంగ సభకు సిపిఎం శ్రేణులు ప్రజలు వ్యవసాయ కూలీలు రైతులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, ముస్కు ఇంద్రారెడ్డి, నాయకులు మల్పరాజు నరేష్, కే బాబు, తోటరాజు, కే పద్మ, యాకలక్ష్మి, మైసమ్మ, సోమలక్ష్మి, గౌతమి, ఇద్దామా, సోమక్క, లచ్చమ్మ, బుచ్చమ్మ, మాధవి, చంద్రమ్మ, బాలమ్మ, స్వరూప, చిన్న సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే





**-మెదక్ పట్టణంలో బంజారా భవన్ నిర్మాణానికి ఒక ఎకరం స్థలం ఇస్తే....**

**-ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసింధీ**

**-గిరిజనుల రిజర్వేషన్లు 10 శాతానికి పెంచింది**

**-సెప్టెంబర్ 17న ప్రతి తండాలో కేసీఆర్ ద చిత్రపటానికి క్షీరాభిషేకం చేయాలి**

**-మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి**

**మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 1సెప్టెంబర్**

గిరిజనుల రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణలో కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గుర్తుచేస్తూ సెప్టెంబర్ 17న మెదక్ జిల్లాలో ప్రతి తండాలో కేసీఆర్‌కు క్షీరాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గిరిజనుల స్వయం పాలన కోసం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు గిరిజనుల విద్యా, సామాజిక అభివృద్ధి కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారని గుర్తుచేశారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం కేసీఆర్ చేసిన కృషిని గుర్తుచేసుకునేందుకే సెప్టెంబర్ 17న ప్రతి తండాలో క్షీరాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 500 జనాభా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకే సర్పంచులుగా అవకాశం కల్పించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. రోడ్లు లేని పలు తండాలకు రహదారులు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించారని పేర్కొన్నారు.మెదక్ పట్టణంలో బంజారా భవన్ నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించామని గుర్తు చేశారు. నిధులు కూడా మంజూరు చేసినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో తండాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ,ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదని, కాంగ్రెస్ నాయకుల పాలనగా మారిందని ఆరోపించారు. ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గిరిజనుల హక్కులు, సంక్షేమాన్ని విస్మరిస్తోందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించడం లేదని ఆరోపించారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించ డంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.అనంతరరం సుల్తాన్‌పూర్ తండా సర్పంచ్ రమేష్, గిరిజన నాయకులు శ్రీను నాయక్, రంజిత్ నాయక్, ధన్ సింగ్ లు మాట్లాడుతూ.. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు స్వయం పాలన కల్పించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందనిఅన్నారు. గిరిజనుల రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచి వారి హక్కులకు గుర్తింపు కల్పించారని తెలిపారు.కేసీఆర్ హయాంలో తండాలకు పంచాయతీ హోదా కల్పించడంతో పాటు రోడ్లు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సౌకర్యం కల్పించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన తండాల్లో సమస్యలు మళ్లీ మొదలయ్యాయని ఆరోపించారు.మెదక్ పట్టణం లో బంజారా భవన్ నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేసినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు రద్దు చేసిందని ఆరోపించారు.గిరిజనుల సంక్షేమం, అభివృద్ధిని ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. తండాలకు గతంలో కల్పించిన మౌలిక వసతులను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న మెదక్ జిల్లాలోని అన్ని తండాల్లో బిఆర్ఎస్ జెండాలు ఎగురవేసి, కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్,జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మెదక్ హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం అంజ గౌడ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా. నరేందర్, నాయకులు గడ్డమీద కృష్ణ గౌడ్,ప్రభు రెడ్డి,ఆర్కే శ్రీనివాస్,సాప సాయిలు, మార్గం. ఆంజనేయులు, శ్రీహరి, ప్రభాకర్, మంగ్యా,ఫుల్ సింగ్, ధన్ సింగ్,పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ పంపిణీ

**-ప్రైవేట్ పాఠశాలలకు దిటుగా. ప్రభుత్వ పాఠశాలలు.**

**-రేగోడు సర్పంచ్ పర్వీన్ సుల్తాన ఉపసర్పంచ్‌ధనలక్ష్మి,**



**తెలంగాణ పత్రిక, రేగోడు, సెప్టెంబర్ 16:**

మండల కేంద్రమైన రేగోడులోని ప్రాథమిక పాఠశాల, ఉన్నంత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు బుధవారం సర్పంచ్ ఫర్వీన సుల్తానా, ఉప సర్పంచ్ ధనలక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతు న్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి సంతోష్, ఉపాధ్యా యులు, నాయకులు చోటు మియా, దుద్యాల మల్లికార్జున్ పటేల్ పాల్గొన్నారు.

## మాదిగ మహిళా సమాఖ్య,మహాజన మహిళా మండలి జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

**-రాష్ట్ర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి గుమ్మట్టు పద్మ పిలుపు**



**కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16**

ఈనెల 19 వ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సందీప్ గార్డెన్స్ లో జరగనున్న "మాదిగ మహిళా సమాఖ్య" మరియు "మహాజన మహిళా మండలి" జిల్లా సదస్సును విజయవంతం చేయాలని మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుమ్ముటు పద్మ మాదిగ తెలిపారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న లింగవివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నూతన ఉద్యమానికి మహిళలను సిద్ధం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా మహిళా సదస్సును నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా సదస్సు అనంతరం మాదిగ మహిళా సమాఖ్య, మహాజన మహిళా మండలి నూతన జిల్లా కమిటిలను ఎన్నుకుంటామన్నారు. కావున జిల్లాలోని మాదిగ మహిళలు, కుమతాలకతీతంగా మహాజన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జాతీయ పొలిట్ బ్యూరో నాయకురాళ్లు సత్తక్క, పెద్దొల్ల యమునక్ మాదిగ, కన్నూరు సుధ మాదిగ. ఎమ్మార్పీఎస్ బాన్స్ నియోజకవర్గ ఇన్చార్జ్ సోంపూర్ పొంచిరామ్ మాదిగ కోటగిరి మండల అధ్యక్షులు పోశెట్టి పోతంగల్ అధ్యక్షులు అశోక్ కోటగిరి నాయకులు కన్నం శ్రీనివాస్ శ్రీకాంత్ దినేష్ లాలయ్య కృష్ణ ఎడ్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిప్టో లావాదేవీలపై చిచ్చు కిడ్నాప్ కలకలం ఏడుగురు అరెస్ట్

**-వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి**

**-మూడు కార్లు 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు**



**జగిత్యాల, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల డి.ఎస్పీ పురుషోత్తం రెడ్డి జగిత్యాల టౌన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తూ క్రిప్టో పెట్టుబడులు డబ్బుల లావాదేవీలకు సంబంధించిన వివాదంలో జగిత్యాల మండల్ చల్గల్ గ్రామానికి చెందిన మారుతి అనే వ్యక్తి కిడ్నాప్‌కు గురైన ఘటనపై 7 గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితుడి భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డబ్బులు ఇంటి రిజిస్ట్రేషన్ కోసం మారుతిపై ఒత్తిడి తీసుకొచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కత్తితో బెదిరించి దాడికి పాల్పడినట్లు కూడ ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ కేసులో బెజ్జంకి అనిల్, జగదీశ్వర్, శీకృష్ణ, నిఖిల్, దీక్షిత్, రెహమాన్, సాయి అనే 7 గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. జగిత్యాల బైపాస్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుండి 3 కార్లు 10 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఫిబ్రవరి 19న మారుతిని కిడ్నాప్ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. అయితే ఫిర్యాదు ఆలస్యంగా రావడంతో తాజాగా నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సమావేశంలో టౌన్ సీఐ కరుణాకర్ ఎస్సై కుమారస్వామి సిబ్బంది ఉన్నారు.

## జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్ ప్రారంభం





తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 16

కరీంనగర్: జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి అండర్--14, అండర్--17 బాలబాలికల విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాంశాల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీవైఎస్ఓ శ్రీనివాస్ గారు, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బన్సీలాల్ గారు హాజరై పోటీలను ప్రారంభించారు. జిల్లాలోని దాదాపు 16 మండలాల నుంచి విద్యార్థులు ఈ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్‌లో పాల్గొంటున్నారు. సుమారు 1,000 నుంచి 2,000 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల షెడ్యూల్ ప్రకారం 16వ తేదీన అండర్--17 బాలికలు, 17వ తేదీన అండర్--14 బాలికలు, 18వ తేదీన అండర్--17 బాలురు, 19వ తేదీన అండర్--14 బాలుర కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలు, సెలెక్షన్ పొందిన క్రీడాకారులను జిల్లా జట్టు తరఫున తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలోని పీడీలు, పీఈటీలు విశేషంగా కృషి చేస్తున్నారు. పీడీలు కృష్ణ, లక్ష్మణ్, చిరంజీవి, అనిల్, నాగరాజు, శ్రీనివాస్, సూర్యప్రకాశ్, జ్యోతి, శ్రీలత, రాజ్‌కుమార్, శేఖర్, పాషా, వీర్‌పాల్, వీరన్న, సౌజన్య, హరీష్, రేణుక తదితరులు పాల్గొని పోటీల నిర్వహణలో సహకరిస్తున్నారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సెలెక్షన్స్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పోన్నం సత్తయ్య గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు




జగిత్యాల, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర రోడ్ల రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తండ్రి పొన్నం సత్త య్య గౌడ్ 16వ వర్ధంతి సందర్భ ంగా జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య కరీంనగర్ లో పోన్నం సత్తయ్య గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి వెంట పీసీసీ సెక్రటరీ బండ శంకర్ పీసీసీ సేవాదళ్ సెక్రటరీ బోగోజీ ముకేష్ ఖన్నా సామ్రాట్ తదితరులు ఉన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్




కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఎల్ఎండి కాలనీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పాఠశాల విద్యార్థులకు ఈరోజు పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన స్కూల్ యూనిఫాం గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ ప్రోగ్రాంలో మహాత్మా నగర్ ఉపసర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# తెలంగాణ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16.

కోటగిరి మండల సీపీఐ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ నలంద స్కూల్లో సమావేశం విట్టల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వై.ఓమయ్య పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, అతిథులుగా దుబాస్ రాములు బాన్సువాడ నియోజ కవర్గం కార్యదర్శి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 11వ. తేదీ నుండి 17వ తేదీ వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామ న్నారు. 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన 1948 సెప్టెంబర్ 17వ తేదీ వరకు తెలంగాణ ప్రాంతం భారతదేశంలో లేదని హైదరాబాద్ సంస్థానంగా నిజాం నవాబు ఆధీనంలో ఉందన్నారు. 1946 నుండి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో లక్షలాదిమంది తెలంగాణ ప్రాంత ప్రజలను సమీకరించి నిజాం నవాబుకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేయాలని ఈ ప్రాంతంలో పేద రైతుల భూముల్ని





ఆక్రమించిన పటేల్ పట్వారిలకు రజాకార్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశామన్నారు. దొరలను గడిల నుంచి తరిమి ఉండాలని నినాదాలు ఇచ్చిన పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. ఈ పోరాటంలో నాలుగున్నర వేల మంది పార్టీ కార్యకర్తలు నాయకులు అమరులయ్యారని అన్నారు. అంతటి చారిత్రాత్మకమైన పోరాటాన్ని బిజెపి హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించే కుట్ర చేస్తున్నారని పోరాటంలో హిందువులతో పాటు ముస్లింలు కూడా నిజాం కు వ్యతిరేకంగా ఉద్యమించి తమ ప్రాణాలను అర్పించారన్నారు. షేక్ బందగి వేలాది మంది ప్రజలను నిజాంకు వ్యతిరేకంగా సమీకరించాలని మగ్దూం మోహినుద్దీన్ తన కవిత్వాల ద్వారా ప్రజలను చైతన్యం చేశారని రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి పుచ్చలపల్లి సుందరయ్య లాంటి అనేకమంది వీరులు పోరాడారని దొడ్డి కొమురయ్య లాంటివారు చాకలి ఐలమ్మ లాంటివారు రజాకార్ల చేతిలో తమ ప్రాణాలను కోల్పోయారు అన్నారు. కావున చరిత్రను వక్రీకరిస్తే మరిచిపోయేది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విలీన దినోత్సవం నిర్వహించాలని పాఠ్యపుస్తకాల్లో రైతాంగ సాయుధ పోరాట చరిత్రను చేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నల్లగంగాధర్, కొట్టే ప్రసాద్, వీరేశం, కే రాజు, శంకర్, కప్ప సాయిలు కోటగిరి వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నన్నారు.

# 48వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం

-హాజరైన కౌన్సిలర్ కొండ అరుణలక్ష్మణ్

జగిత్యాల, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):

జాతీయ పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని 48 వార్డులోని ఖాజి మహేల్ల స్ట్రీట్ అంగన్వాడీ కేంద్రంలో వార్డ్ కౌన్సిలర్ కొండ అరుణలక్ష్మణ్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ అరుణ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే పోషకాహారం ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. అంగన్వాడి కేంద్రంలో ప్రీ ప్రైమరిలో పిల్లలు



ఆట పాటలతో విద్యతో పాటు శారీరకంగా మానసికంగా ఎదుగుతారని సూచించారు. 6 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు ఇచ్చే బాలామృతం ద్వారా వచ్చే పోషకాలు పుష్కళంగా ఉంటాయని ప్రతి ఒక్కరూ తప్పకుండా వినియోగించుకొవాలని అన్నారు. వివిధ రకాల వంటలు చేసి పిల్లలు ఎదుగుదలకు మార్గదర్శకులు కావాలని సూచించారు. సూపర్వైజర్ స్వరూప రాణి మాట్లాడుతూ ప్రతి నెల ఒకటి లేదా రెండవ తేదీలలో ఆరోగ్యలక్ష్మి కమిటీ మీటింగ్లు జరుగుతాయని ఈ కమిటీలో కౌన్సిలర్ చైర్మన్ గా అంగన్వాడీ టీచర్ కన్వీనర్ గా 9 మంది సభ్యులుగా ఉంటారని తెలియజేశారు. బాలామృతంతో తయారు చేసిన వివిధ రకాల వంటకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గజాల జబిన్ తిరుమల రిజ్వానబేగం తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

జగిత్యాల, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):

మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో ఎస్.జి.ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ పట్టుదల సమయ పాలన జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని



అన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహం శిక్షణ అందిస్తే జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించగలరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలో నిరంతరం సాధన చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు.

# చదువు పక్కన పెట్టి నీళ్ల కోసం పాట్లు

-మేడ్చల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అవస్థలు
-సమీప ట్యాంక్ నుంచి పైపుల ద్వారా నీటి తరలింపు.. అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం

మేడ్చల్, సెప్టెంబర్ 16 తెలంగాణపత్రిక:

చదువుకోవాల్సిన విద్యార్థులు నీటి కోసం శ్రమించాల్సిన పరిస్థితి మేడ్చల్ పట్టణంలోని గాంధీ రోడ్డులో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో నీటి వసతి సక్రమంగా లేకపోవడంతో సమీపంలోని ట్యాంక్ నుంచి పైపుల సహాయంతో నీటిని తరలించేందుకు విద్యార్థులను వినియోగిస్తున్నారని చెబుతున్నారు. ఎండలో చిన్నారులతో నీటిని తరలించే పనులు చేయించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు చదువుపై



దృష్టి పెట్టాల్సిన సమయంలో ఇలాంటి పనులు చేయించడం సరికాదని పేర్కొంటున్నారు. పాఠశాలలో తాగునీరు వంటి కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని వారు అంటున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఏదీ?**

పాఠశాలలో నీటి సమస్య ఉన్నప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నీటి అవసరాల కోసం విద్యార్థులపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. చిన్నారుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులతో నీటిని తరలించే పరిస్థితిని వెంటనే నివారించాలని కోరుతున్నారు. పాఠశాలలో నీటి సమస్యకు గల కారణాలను పరిశీలించి, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థులతో నీటి తరలింపు పనులు చేయిస్తున్నారనే ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎల్లంపేట్ మున్సిపాలిటీలో రూ.59 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





ఎల్లంపేట్, సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక)

ఎల్లంపేట్ పురపాలక సంఘం పరిధిలోని వివిధ వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి లావుడ్యా శ్రీదేవి రమేష్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మేకల రజిత దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి, వివిధ వార్డుల కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం రూ.59 లక్షల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. ఇందులో భాగంగా డబుల్ పూర్ కమాన్ వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, ముత్యాలకల్ వార్డు నంబర్ 21లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు, అదే వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.10 లక్షలు, వార్డు నంబర్ 22లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.4 లక్షలు కేటాయించారు. అలాగే ఎల్లంపేట్ పురపాలక సంఘం పరిధిలో బీటీ రోడ్డు ప్యాచ్ వర్క్‌ల కోసం రూ.30 లక్షలు వెచ్చించనున్నారు. దీంతో రహదారులు, డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి రానున్నాయి.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ లావుడ్యా శ్రీదేవి రమేష్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంట్రాక్టర్లు, స్థానికులు పాల్గొన్నారు.

# 30 తాండాల భోగ్ భండారో పూజలకు ముగింపుగా మహాభోగ్

**-బొంరాస్‌పేట్‌లో 20న మహాభోగ్.. తరలిరానున్న బంజారా సమాజం**
**-సేవాలాల్ మహారాజ్ భక్తిశ్రద్ధలతో మహాభోగ్‌కు ఏర్పాట్లు**

తెలంగాణ పత్రిక బొంరాస్‌పేట్



శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని బొంరాస్‌పేట్ మండలంలోని వివిధ తాండాల్లో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ భోగ్ భండారో పూజా కార్యక్రమాలకు ముగింపుగా మండలస్థాయిలో మహాభోగ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ నెల 20వ తేదీ ఆదివారం బొంరాస్‌పేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మహాభోగ్ కార్యక్రమం జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందుకు సంబంధించి తాండాల వారీగా కార్యక్రమంపై సమాచారం అందిస్తూ ఏర్పాట్లు చేస్తున్నారు.

**30 తాండాల్లో పూజా కార్యక్రమాలు**

శ్రావణ మాసం సందర్భంగా మండలంలోని 30 తాండాల్లో సంత్ సేవాలాల్ మహారాజ్ భోగ్ భండారో పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆయా తాండాల్లో బంజారా సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా పూజలు నిర్వహిస్తూ సేవాలాల్ మహారాజ్‌ను భక్తులు స్మరించుకున్నారు. శ్రావణ మాసంలో తాండాల స్థాయిలో కొనసాగిన పూజా కార్యక్రమాలకు ముగింపుగా అన్ని తాండాలను కలుపుతూ మండలస్థాయిలో మహాభోగ్ నిర్వహించేందుకు నిర్ణయించారు.

**ఒకే వేదికపై బంజారా సమాజం**

మండలంలోని అన్ని తాండాల నుంచి బంజారా సమాజానికి చెందిన పెద్దలు, యువతీ యువకులు, మహిళలు, భక్తులు మహాభోగ్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. వివిధ తాండాల్లో వేర్వేరుగా జరిగిన పూజా కార్యక్రమాల అనంతరం మండలస్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఆయా తాండాల ప్రజలు ఒకే వేదికపై కలుసుకోనున్నారు. సమాజంలోని పెద్దలు, యువత, మహిళల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**సంప్రదాయాలకు ప్రాధాన్యం**

బంజారా సమాజంలో సంత్ సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. ఆయనను ఆరాధ్య దైవంగా భావిస్తూ వివిధ సందర్భాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ముఖ్యంగా తాండాల్లో జరిగే పూజలు, భోగ్ భండారో వంటి కార్యక్రమాల్లో బంజారా సంప్రదాయాలు, ఆచారాలకు ప్రాధాన్యత ఇస్తారు. శ్రావణ మాసంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు ముగింపుగా మహాభోగ్ ఏర్పాటు చేయడం ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని మండలస్థాయిలో నిర్వహించనున్నారు.

**తాండాల్లో కొనసాగిన సమన్వయం**

మహాభోగ్ కార్యక్రమానికి మండలంలోని 30 తాండాల నుంచి ప్రజలు హాజరయ్యే నేపథ్యంలో ఆయా తాండాల పెద్దలు, యువత, మహిళలు, నిర్వాహకులు పరస్పరం సమన్వయం చేసుకుంటున్నారు. కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని తాండాల ప్రజలకు చేరవేస్తూ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను నిర్వాహకులు పరిశీలిస్తున్నారు.

**ఆదివారం నిర్వహణ**

ఈ నెల 20వ తేదీ ఆదివారం బొంరాస్‌పేట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మహాభోగ్ కార్యక్రమం జరగనుంది. ఉదయం నుంచే తాండాల నుంచి బంజారా సమాజానికి చెందిన ప్రజలు తరలివచ్చే అవకాశం ఉండటంతో కార్యక్రమ ఏర్పాట్లపై నిర్వాహకులు దృష్టి సారించారు. పూజా కార్యక్రమాలతో పాటు సమాజంలోని ప్రజల పరస్పర కలయికకు ఈ కార్యక్రమం వేదికగా నిలవనుంది. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు సమాజంలోని ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు. శ్రావణ మాసంలో తాండాల వారీగా నిర్వహించిన భోగ్ భండారో పూజలకు ముగింపుగా జరిగే మహాభోగ్ కార్యక్రమంపై బంజారా సమాజంలో ఆసక్తి నెలకొంది.

# డీలిమిటేషన్‌పై కల్వకుర్తిలో రాజకీయ ఆశలు

**-కొత్త నియోజకవర్గాల ఏర్పాటుపై నేతల్లో ఉత్కంఠ..**
**-ఎమ్మెల్యే టికెట్ల కోసం ఇప్పటి నుంచే ప్రయత్నాలు?**
**-ఆమనగల్ నియోజకవర్గం ఏర్పాటుపై రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)సెప్టెంబర్ 16




తెలంగాణలో ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశం కల్వకుర్తి నియోజకవర్గంలో రాజకీయ వేడిని పెంచుతోంది. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ప్రస్తుత కల్వకుర్తి నియోజకవర్గ స్వరూపం మారడంతో పాటు, కొత్త నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందన్న చర్చ రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై ఆశలు పెట్టుకున్నట్లు స్థానికంగా ప్రచారం సాగుతోంది.ప్రస్తుతం కల్వకుర్తి నియోజకవర్గం భౌగోళికంగా రెండు జిల్లాల పరిధిలో కొనసాగుతోంది. రంగారెడ్డి జిల్లాకు చెందిన నాలుగు మండలాలు, నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన మూడు మండలాలు కలిపి ప్రస్తుత నియోజకవర్గం కొనసాగుతోంది. డీలిమిటేషన్‌లో నియోజకవర్గాల సరిహద్దులు మారితే ఈ ప్రాంత రాజకీయ భౌగోళిక పరిస్థితుల్లోనూ మార్పులు వచ్చే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆమనగల్ కొత్త నియోజకవర్గంపై చర్చ**

డీలిమిటేషన్ జరిగితే ప్రస్తుత కల్వకుర్తి నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలను ఆధారంగా చేసుకుని ఆమనగల్ కేంద్రంగా కొత్త అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడే అవకాశం ఉందనే ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే ఆమనగల్ నియోజకవర్గం ఏర్పడటం, దాని పరిధి ఎలా ఉండబోతుందనే అంశాలపై ఇప్పటివరకు అధికారిక నిర్ణయం వెలువడలేదు. కొత్త నియోజకవర్గం ఏర్పడితే తమకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం లభించవచ్చని పలువురు ఆశావహులు భావిస్తున్నట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**కల్వకుర్తిపై అధికార, ప్రతిపక్ష పార్టీల్లో ఆసక్తి..**

కల్వకుర్తి నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నాయకులు తమ రాజకీయ భవిష్యత్‌పై దృష్టి సారించినట్లు చర్చ సాగుతోంది.కాంగ్రెస్ నుంచి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేరు రాజకీయ వర్గాల్లో ప్రచారంలో ఉంది.బీఆర్ఎస్ నుంచి ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు పేర్లు పోటీకి సంబంధించి వినిపిస్తున్నాయి. బీజేపీ నుంచి అభ్యర్థిగా ఎవరు ఉంటారనే అంశం మాత్రం ఇంకా స్పష్టతకు రాలేదు.

**ఆమనగల్‌లోనూ ఆశావహుల జాబితా..**

ఇదిలా ఉండగా, ఆమనగల్‌ను కేంద్రంగా చేసుకుని కొత్త నియోజకవర్గం ఏర్పడితే బీఆర్ఎస్ నుంచి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఉప్పల వెంకటేష్ , ఎస్టీ రిజర్వ్ అయితే కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ పేర్లు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, బీజేపీ నుంచి తల్లోజు ఆచారి పేర్లు పోటీకి సంబంధించి ప్రచారంలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అయితే ఇవన్నీ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చలు, ప్రచారాలు మాత్రమే. డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఏ నియోజకవర్గం పరిధి ఎలా ఉండబోతుంది? ఎన్ని అసెంబ్లీ స్థానాలు ఏర్పడతాయి? ఏ పార్టీ నుంచి ఎవరు అభ్యర్థులుగా బరిలోకి దిగుతారు? అనే అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం లేదు.

**డీలిమిటేషన్‌తో మారనున్న రాజకీయ సమీకరణాలా?**

కొత్త నియోజకవర్గాల ఏర్పాటు జరిగితే ప్రస్తుత రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉండటంతో కల్వకుర్తి ప్రాంతంలోని ఆశావహ నేతలు ఇప్పటి నుంచే తమ రాజకీయ బలాబలాలను అంచనా వేసుకుంటున్నారనే చర్చ సాగుతోంది. గ్రామాలు, మండలాల పునర్విభజనతో పాటు ఓటర్ల సమీకరణాలు కూడా మారితే స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలు తెరపైకి రావచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే డీలిమిటేషన్ అంశం కేవలం నియోజకవర్గాల సరిహద్దుల మార్పు మాత్రమే కాకుండా.. కల్వకుర్తి ప్రాంతంలో పలువురు నాయకుల రాజకీయ భవిష్యత్‌ను ప్రభావితం చేసే అంశంగా మారుతుందా? అన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో నెలకొంది.

# ప్రధాని మోదీ పుట్టినరోజున ప్రతి ఇంట దీపం వెలిగించాలి

**-సంగారెడ్డి బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోణం విఠల్.....**

పెద్ద శంకరంపేట్ మెదక్ జిల్లా తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రతి ఇంటిలో దీపం వెలిగించాలని సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షులు కోణం విఠల్ పిలుపునిచ్చారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో నెలరోజుల పాటు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీన సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రజలు తమ ఇళ్లలో దీపాలు వెలిగించి ప్రధానికి ఆశీస్సులు మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నరేంద్ర మోడీ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన వ్యక్తి అని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ. నారాయణఖేడ్ బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. బి జె వై ఎం అధ్యక్షులు బుగుడాల కృష్ణ.. టేంకటి వార్డు సభ్యులు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు...

## మానవత్వం చాటిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్

జగిత్యాల, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల మున్సిపల్ శానిటేషన్ విభాగంలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండి చాంద్ ఖాన్ హార్ట్ ఎటాక్‌తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిత్యావసర సరుకులు అందజేశారు. తన కుటుంబానికి అండగా ఉంటామని భవిష్యత్తులో కూడ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అడువాల జ్యోతి లక్ష్మణ్ హామీ ఇచ్చారు.

## చుంచుపల్లిలో ఘనంగా ప్రపంచ బార్బర్ (నాయి బ్రాహ్మణ) దినోత్సవం

**-హాజరైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమెళ్ల శంకర్**



చుంచుపల్లి, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):

ఈరోజు ప్రపంచ బార్బర్ దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం విద్యానగర్ పంచాయతీ కార్యాలయం నందు నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ అధ్యక్షులు కురిమెళ్ల శంకర్ గారు హాజరయ్యారు. చుంచుపల్లి మండల కమిటీ అధ్యక్షులు కడియాల శ్రీనివాస్ గారు జెండా ఎగరవేయడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కురిమెళ్ల శంకర్ గారు మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బీసీల్లో అత్యంత వెనుకబడిన నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు ఆర్థిక చేయూత, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణుల ఐక్యతే తమ బలమని, సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ వైస్ సర్పంచ్ వాసిరెడ్డి మురళి గారు, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి మందల కనకరాజు గారు, గౌరవ అధ్యక్షులు కడియాల లాలయ్య గారు, డివిజన్ కోశాధికారి ఉప్పర్ల నవీన్ గారు, కంది వెంకటేశ్వర్లు గారు, అన్నం దాస్ రవి గారు, కడియాల సిద్దు, జంపాల, కడియాల దానయ్య, రాహుల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఐడీఓసీలో డీఎల్టీసీ సమావేశం

**-అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సమీక్ష**



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -16, తెలంగాణ పత్రిక.

డిస్ట్రిక్ట్ లెవెల్ టెలికాం కమిటీ (డీఎల్టీసీ) సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా డిజిటల్ భారత్ నిధి( డీ బీ ఎన్), రికగ్నిషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్, టెలికాం టవర్లకు విద్యుత్ సరఫరా, భారత్ నెట్ ఇన్ఫ్రా, కాల్ బీ ఫోర్ యూ డీజీ మొబైల్ అప్లికేషన్ తదితర అంశాలపై అదనపు కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు.రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులు చేపడుతున్న సందర్భంగా ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా టీ ఫైబర్, బీ ఎస్ ఎన్ ఎల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, ఎన్ పీడీసీఎల్ ఎస్ఈ, ఈడీఎం శ్రీనివాస్, టీ ఫైబర్, బీఎస్ ఎన్ఎల్ అధికారులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి ముందస్తు ఏర్పాట్లు



**ముధోల్:16సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రంలో ని వినాయక నిమజ్జనానికి ముందస్తు ఏర్పాట్ల ను ముధోల్ సీఐ రవీందర్ నాయక్,ఎస్సై బిట్ల పెర్సిస్, సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్,ట్రాన్స్ కో ఏ ఈ శ్రీకాంత్ లు బుధవారం పరిశీలించారు. వినాయకున్ని నిమజ్జనం చేయడానికి తానూర్ బైపాస్ చెరువును పరిశీలించారు.శోభాయాత్ర సందర్భంగా భారీ విగ్రహాల కోసం క్రేన్, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని శోభ యాత్ర రూట్ మ్యాపింగ్ ను తెలుసుకొని విద్యుత్ ఇబ్బందులు లేకుండా వైర్లను సరి చేయడంతో పాటు సిబ్బంది అందుబాటులో ఉంటారని ట్రాన్స్కో ఏఈ శ్రీకాంత్ తెలిపారు. శోభయాత్ర కు పోలీస్ సిబ్బందిచే గట్టి బందోబస్తు చేపట్టడం జరుగుతుందని సీఐ రవీందర్ నాయక్ తెలిపారు. ఏలాంటి ఇబ్బందులు లేకుండా శాంతియుత వాతావరణంలో గణేష్ శోభ యాత్రలను నిర్వహించుకోవాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యశ్వంత్, ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్ ,పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

## పురస్కార గ్రహీత శ్రీనివాస్ గౌడ్ కు సన్మానం



**ముధోల్:16సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

ఇటీవల శ్రీ హంస వాహిని సాహిత్య కళా పీఠం ఆధ్వర్యంలో వాట్సప్ వేదికగా నిర్వహించిన లఘు అష్టా వధానంలో విశిష్ట ప్రతిభ కనబరి చిన సాహితీవేత్త,కవి,రచయిత, జర్నలిస్ట్ పీసర శ్రీనివాస్ గౌడ్ కు అరుదైన పురస్కారం లభించింది. దీంతో బుధవారం మండల కేంద్రం లో పురస్కార గ్రహీత శ్రీనివాస్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనం గా శాలువాతో సన్మానించి మిఠాయి లను తినిపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..ముధోల్ మండలంలోని చించాల గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ కు ప్రతిష్టాత్మ కమైన అష్టావధాన బంధువు పుర స్కారం అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని పురస్కా రాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కిషన్ పతంగి, మండల ఉపాధ్యక్షులు అజీజ్, మాజీ ఎంపీటీసీ రావుల గంగారెడ్డి, నగేష్,సోన్ కాంబ్లే దిగంబర్, రాజు, ఆయాజ్ తదితరులున్నారు.

## ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠకు స్థలం కేటాయించాలి

**-తహసీల్దార్‌కు రజక కులస్తుల వినతి**



**మంగపేట, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):**

తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) విగ్రహ ప్రతిష్ఠాపనకు మంగపేట మండల కేంద్రంలో స్థలం కేటాయించాలని కోరుతూ బుధవారం రజక కులస్తులు మంగపేట తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.మండల కేంద్రంలోని రజక కులస్తులు ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని గతంలో పలుమార్లు అధికారులకు వినతులు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాడిన స్ఫూర్తిదాయక మహిళ అని, ఆమెను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మంగపేట మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు అనువైన స్థలాన్ని ప్రభుత్వం, అధికారులు గుర్తించి మంజూరు చేయాలని వారు కోరారు. ఈ విషయంపై అధికారులు స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మంగపేట మండల అధ్యక్షుడు నూతలకంటి రాజు, కార్యదర్శి గణేష్ రాచకొండ, తాడి రమణ, చలమయ్య, లింగమూర్తి, మహిళా అధ్యక్షురాలు పుణ్యం నాగలక్ష్మి, రమాదేవి, రాధికతో పాటు పలువురు రజక కులస్తులు పాల్గొన్నారు.

# బుగ్గారం మండలంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ విస్తృత పర్యటన

**-పలు నిర్మాణ భవనాలు జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**జగిత్యాల, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):**

బుగ్గారం మండలంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పర్యటించి పలు అభివృద్ధి పనులు నిర్మాణంలో ఉన్న భవనాలు జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పనుల పురోగతిని పరిశీలించి నిర్మాణ నాణ్యతలను సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నాపూర్ గ్రామంలోని వీవో భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించిగా ఈ భవన నిర్మాణానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 10 లక్షల నిధులు మంజూరు చేసినట్లు అధికారులు వివరించారు. అనంతరం చిన్నాపూర్ గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. పంచాయతీ భవన నిర్మాణానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 20 లక్షల నిధులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం బుగ్గారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ





భవన నిర్మాణానికి 15 వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా 1.43 కోట్ల నిధులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. నిర్మాణ పనుల నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం బుగ్గారం మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పదవ తరగతి గదిలో విద్యార్థులతో పాటు 20 నిమిషాలు ఉపాధ్యాయుడు బోదిస్తున్న సైన్స్ పాఠ్యంశాన్ని నిశితంగా పరిశీలించారు. తరగతి గదిలో ప్రతి విద్యార్థి శ్రద్ధతో విద్య నేర్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలాని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధనా సౌకర్యాలు తరగతి గదులు ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల విద్యా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. పాఠశాలలోని గ్రంథాలయ భవన నిర్మాణానికి ఎంపి లాడ్స్ 25 లక్షలు మంజూరు చేసినట్లు అధికారులు తెలియజేశారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు విద్యా సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డిఈఓ కె. రాము, ఎన్. లక్ష్మణరావు, కె. గోపాల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎంపీ రఘునందన్ సమక్షంలోనే పాపన్నపేట బీజేపీలో వర్గ విభేదాల చర్చ

**-మండల అధ్యక్షుడి దృష్టికితీసుకురా కుండా చేరికలు కార్యకర్తల్లో అసంతృప్తి**

**-పార్టీ మాత్రము ఇలాంటి వర్గ బేధాలను ఒప్పుకోధూ దీనికీ గోషామహల్ 'ఎం ఎల్ ఎ రాజాసింగ్' వ్యవహారమే ఉదాహరించొచ్చు**

**-భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణ మెండుగా ఉండే పార్టీలలో మోధటి వరసలోఉంటుంది**

**మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 16సెప్టెంబర్**

మెదక్ జిల్లా పాపన్నపేట మండల బీజేపీలో వర్గ విభేదాల అంశం మరోసారి చర్చనీయాంశంగా మారి ంది. "భారతీయ జనతా పార్టీ" క్రమశిక్షణ మెండుగా ఉండే పార్టీలలో మోధటి వరసలోఉంటుంది. క్రమశి క్షణకు మారుపెరు అని వర్గ పోరులకు వ్యతిరేకంగా పార్టీ క్రమశిక్షణ విభాగం చాల బలమైన నాయకత్వ ము తో ఉంటూంధీ.ఇందుకు బిన్నముగా మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో వర్గ పోరు మెదక్ ఎం పి రఘునందన్రావు సమక్షంలో బయట పడింది. పార్టీ కార్యక్రమాల్లో భాగంగా ఎంపీ సమక్షంలో పలువురు కార్యకర్తలు పార్టీలో చేరిన సందర్భంలో, మండల అధ్యక్షుడు సంతోష్ చారితో ముందుగా సంప్రదిం పులు జరపకపోవడంపై పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు సమాచారం. మండల అధ్యక్షుడు






సంతోష్ చారి గత 12 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఆయనకు సమాచారం ఇవ్వ కుండా, ఆయన పరిధిలోని కార్యకర్తలను పార్టీ లోకి ఆహ్వానించడం వల్ల మండల స్థాయిలో సమన్వ యా నికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. పార్టీలో కొత్తగా చేరికలు జరుగుతున్నప్పుడు స్థానిక మండల నాయకత్వంతో సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉందని పార్టీ కార్యకర్తలు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఎంపీ స్థా యి నాయకత్వం సమక్షంలోనే ఇలాంటి పరిణా మా లు చోటుచేసుకోవడం పాపన్నపేట బీజేపీలో అం తర్గత విభేదాలపై చర్చకు దారితీస్తోంది. మండల అధ్యక్షుడితో సంప్రదించకుండానే చేరికలు ఎందుకు చేపట్టారు? స్థానిక నాయకత్వానికి సమాచారం ఇవ్వకపోవడం వెనుక కారణం ఏమిటి? పార్టీలో వర్గ విభేదాలు లేకుండా సమన్వయం చేయాల్సిన బాధ్యత ఉన్నత నాయకత్వంపై లేదా? అనే ప్రశ్నలు పార్టీ శ్రేణుల్లో వినిపిస్తున్నాయి. అయితే ఈ వ్యవహారంపై మండల అధ్యక్షుడు సంతోష్ చారి, ఎంపీ లేదా పార్టీ జిల్లా నాయకత్వం అధికారికంగా ఏం స్పందించి ందన్నది తెలియాల్సిఉంది. పార్టీ నాయకత్వం ఈ అంశంపై స్పష్టత ఇచ్చి, స్థానిక స్థాయిలో సమన్వయ ం పెంచాలని కార్యకర్తలు కోరుతున్నట్లు తెలుస్తోంది.

# సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ





**-వినాయక నిమజ్జనం వైభవంగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు: కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్,16, తెలంగాణ పత్రిక.**

సిరిసిల్ల పట్టణంలోని మానేరు తీరంలో ప్రేమ్ నగర్, బ్రిడ్జి వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితె పలు శాఖల అధికారులతో కలసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిమజ్జన ప్రక్రియకు తరలించాలని సూచించారు. వేడుకలు ప్రశాంతంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ అధికారులకు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ముందుకు వెళ్తూ నిమజ్జన వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నిమజ్జన ప్రాంతంలో అవసరమైన నీటి సౌకర్యం, స్టేజ్ నిర్మాణం, విద్యుత్ దీపాలు అమర్చడంతో పాటు పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని, సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే ముందస్తు జాగ్రత్తగా వైద్య సేవలు, అగ్నిమాపక శాఖ సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీ నాగేంద్రాచారి, నీటిపారుదల శాఖ అధికారి దయాకర్, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఇతర పోలీస్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మానేరు కరకట్ట పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-సిరిసిల్ల మానేరు తీరంలో పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -16, తెలంగాణ పత్రిక.**

సిరిసిల్ల మానేరు నది వద్ద కరకట్ట పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సిరిసిల్ల మానేరు తీరంలో తంగళ్లపల్లి బ్రిడ్జి నుంచి దాదాపు మూడు కిలోమీటర్ల మేర కరకట్ట పనులు కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, నీటి పారుదల శాఖ, మున్సిపల్ అధికారులతో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో



పరిశీలించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. నీటి పారుదల శాఖ అధికారులు కరకట్ట పనులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని, త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానిస్తే సహించం







-హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

-వివాదాస్పద పుస్తకం వెనుక ఉన్న సూత్రధారులను వెలికితీయాలి

-కొత్తగూడెంలో బహుజన నాయకుల పత్రికా సమావేశం

కొత్తగూడెం, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానించేలా ప్రచారం చేస్తున్న హమారా ప్రసాద్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సమాజంలో విద్వేషాలు, అశాంతికి దారితీసే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే ప్రభుత్వం, పోలీసులు తక్షణమే స్పందించాలని కోరారు. ఈ మేరకు కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో బహుజన నాయకుల ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఇటీవల కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై 'కల్పిత నాయకుడు' పేరుతో పుస్తకం రాస్తున్నట్లు, ఈ నెల 18న పుస్తకాన్ని విడుదల చేయనున్నట్లు హమారా ప్రసాద్ ప్రచారం చేస్తున్నారని నాయకులు తెలిపారు. అంబేద్కర్‌ను కించపరిచేలా ఉన్న అంశాలపై సమగ్రంగా విచారణ జరిపి, చట్టాన్ని ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘం సీనియర్ నాయకులు జేబీ బాల శౌరి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ వ్యవహారం వెనుక ఎవరైనా సూత్రధారులు ఉన్నట్లయితే వారి పాత్రను కూడా విచారించి ప్రజల ముందుకు తీసుకురావాలని కోరారు. ప్రముఖ న్యాయవాది మారపాక రమేష్ మాట్లాడుతూ సమాజానికి విఘాతం కలిగించే అంశాలపై పాలకులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. చట్టపరమైన నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయితే పాత్రధారులు, సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బహుజనులు, దళితులు, పీడిత వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఆయన జీవిత చరిత్ర, సామాజిక ఉద్యమాలను పూర్తిగా తెలుసుకోకుండా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బీసీ సంఘం జిల్లా నాయకులు కురిమెళ్ల శంకర్ మాట్లాడుతూ హమారా ప్రసాద్‌ను ముందుకు పెట్టి సమాజంలో మత, సామాజిక విభేదాలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం, అంబేద్కర్ ఆశయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మాదిగ జేఏసీ నాయకులు మోదుగు జోగారావు మాట్లాడుతూ ఈ వ్యవహారంపై అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో స్పందించాలని కోరారు. సమస్యపై ప్రభుత్వం, రాజకీయ పార్టీలు స్పందించి సామాజిక అశాంతికి దారితీసే ప్రయత్నాలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక జిల్లా నాయకులు వేల్పుల భాస్కర్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కనకం సూరిబాబు, మాదిగ యువజన జిల్లా నాయకులు గడ్డం రాజశేఖర్, బీసీ సంఘం రాష్ట్ర యువజన నాయకులు మెట్టెల సైదుబాబు, అంబేద్కర్ యువజన జిల్లా నాయకులు నరాల రాజేష్, మాదిగ సంఘం నాయకులు గుండేటి వెంకట రాములు, మురిపిటి రాములు, మురిపిటి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# 349 సర్వే భూమిని జాయింట్ సర్వే నిర్వహించండి

-బస్సులు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు

-చిన్న శంకరం పేట మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచుల వినతులు

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట. సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక).





చిన్నశంకరంపేట: చందంపేటలో 349 సర్వే నంబర్ భూమిని జాయింట్ సర్వే నిర్వహించాలని, అలాగే సరైన సమయానికి బస్సులురాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల సర్వసభ్య సమావేశంలో చందంపేట సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్, చందాపూర్ సర్పంచ్ కృష్ణ గౌడ్ అధికారులకు సూచించారు. బుధవారం చిన్నశంకరంపేట మండల సర్వసభ్య సమావేశం స్పెషల్ ఆఫీసర్ సింధు అధ్యక్షతన జరిగింది. ఖాజాపూర్ తాండ సర్పంచ్ ప్రియా నాయక్ మాట్లాడుతూ, భర్తలను కోల్పోయిన మహిళా సర్పంచులు వితంతు పింఛన్లకు ఎందుకు అర్హులు కారని అధికారులను ప్రశ్నించారు. కోరివి పల్లి. గిరిజన తండాలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు ఇంద్రజ విద్యార్థులను వేధిస్తుందని వీరిని వెంటనే బదిలీ చేయాలని కోరిపల్లి సర్పంచ్ పుల్లారావు డిమాండ్ చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. చందంపేట గ్రామ శివారులోని 349 సర్వేనెంబర్ ను జాయింట్ సర్వే ను నిర్వహించాలని ఆ గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ అధికారులకు సూచించారు. గతంలో అటవీశాఖ అధికారులు ఎవరికి సమాచారం అందించకుండా సర్వే నిర్వహించారన్నారు. చేగుంట- మెదక్ మధ్య బస్సుల సంఖ్యను పెంచాలని చందాపూర్ సర్పంచ్ కృష్ణ గౌడ్ ఆర్టీసీ అధికారులను కోరారు. పాఠశాలల సమయంలో బస్సులు సరిగా రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు బస్సుల సంఖ్యను పెంచి సమయ పాలన పాటించాలన్నారు. డీలక్స్ బస్సులను కాకుండా హైదరాబాద్ కు ఎక్స్‌ప్రెస్ బస్సులను కూడా నడపలన్నారు. మండలంలో 867 మహిళా గ్రూపులు ఉన్నాయని, ఐకెపి ఎపిఎం రాములు తెలిపారు. ఈ ఏడాది 41 కోట్ల 83 లక్షల రుణాలు అందించవలసి ఉండగా ఇప్పటికే మహిళా సంఘాలకు 17 కోట్ల 9 లక్షల రుణాలను అందించామని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ సింధు, ఎంపీడీవో దామోదర్, తాసిల్దార్ మాలతి, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, మండల పశువైద్యాధికారి గీతామాలిక, ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ, సంబంధిత శాఖల అధికారులు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి చర్యలు వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16:



లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ పునరావాస ప్రయోజనాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ములుగు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్థిక సహాయం, ఇంటి స్థలాలు, వ్యవసాయ భూములు, ఉపాధి అవకాశాలు తదితర పునరావాస ప్రయోజనాలు కల్పించే అంశాలపై సమగ్రంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిశీలించి, అవసరమైన తదుపరి చర్యలపై నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి పునరావాస ప్రయోజనాలు సకాలంలో అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దరఖాస్తులు, ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి పునరావాస ప్రక్రియలో జాప్యానికి తావులేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జీ, ములుగు డీఎస్పీ రవీందర్, జిల్లా అధికారులు రామ్మోహన్, రవీందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌పై వ్యాఖ్యలపై ఎమ్మార్పీఎస్ నిరసన

నంగునూరు, సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక):





డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై హమారా ప్రసాద్ చేసినట్లు పేర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలను ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్దిపేట జిల్లా కమిటీ ఖండించింది. సిద్దిపేట జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రాజేందర్ మాట్లాడారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించేలా ఉన్న పుస్తకాల ప్రచురణ, విడుదలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే ముద్రించిన పుస్తకాలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హమారా ప్రసాద్‌పై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి, రాష్ట్ర డీజీపీని కోరారు. అంబేద్కర్‌ను గౌరవించే ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి లింగాల కృష్ణ, జాతీయ ఉపాధ్యాయుడు బొంబాయి వెంకట్, జాతీయ ప్రధాన కార్యదర్శి సిద్ధిని రాజమలయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.పీ. రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలు గారి కృష్ణ, జిల్లా జనరల్ సెక్రెటరీ బోడ ప్రశాంత్ మాదిగ, జాంగిర్ మాదిగ, గజపక ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



పాలకుర్తి, సెప్టెంబర్16(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండల కేంద్రంలో ప్రతి వారం జరిగే సంతలో అమ్మకం, మరియు కొనుగోలు దారుల సౌకర్యార్థం స్వచ్ఛ భారత్ పథకంలో భాగంగా 3లక్షల రూపాయలతో మంజూరైన, మరుగుదొడ్ల నిర్మానానికి, స్థానిక ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ బుధవారం ముఖ్య అతిధిగా పాల్గోని, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళల ఆత్మ అభిమానమే ముఖ్యమని, ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను వినియోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో, జిపి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు కత్తుల నరేష్, సలేంద్ర, రమా సోమన్న, వీరమనేని హనుమంతరావు, కత్తి దస్తగిరి, కమ్మగాని సుధాకర్, నెమరుగమ్ముల శ్రీనివాసరావు, కామారపు సునీల్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిరుపేద కుటుంబానికి వరం

-ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ముత్యాల ప్రత్యూష--రాజిరెడ్డికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది ఈ సందర్భంగా బుధవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు యుండి హమీద్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి స్థానిక వార్డు సభ్యులు చిలుక ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు ముత్యాల ప్రత్యూష--రాజిరెడ్డి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం సంతోషకరమని, ఇంటి నిర్మాణం త్వరగా పూర్తిచేసుకుని సొంతింటిలో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేశాల వెంకటి లక్కం నాంపల్లి శనిగరపు శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16





రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఆధ్యాకుల నియామకానికి అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొపెసర్. వి .విజయలక్ష్మి తెలిపారు. కామర్స్‌బి1(ఏఈ డిపి) సబ్జెక్టులో పిజి 55 శాతం ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తులను మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందజేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ బుధవారం 23 న సిరిసిల్ల ప్రభుత్వ (అగ్రహారం)డిగ్రీ కళాశాలలో ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

# ఇంటింటికి సురక్షితమైన నీరు

**-నీటి సమస్య తీర్చాలని ఏఈ కి వినతి**



**ముధోల్:16సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

ఇంటింటికి సురక్షితమైన నీటిని అందించేందుకు ప్రభుత్వం (హర్ గర్ జల పథకం) భాగంగా నీటిని సరఫరా చేస్తుంది. బుధవారం మండలంలోని అష్ట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి మిషన్ భగీరథ ఏఈ హరి చందనకు గ్రామంలో నెల కొన్న నీటి సమస్యపై వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పం చ్ మాట్లాడుతూ .. గతంలో కాలనీ లో నాలా వ్యవస్థ నిర్మించడంలో పైపు లైన్ దెబ్బతిందని నూతన కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామంలో తీవ్రమైన నీటి సమస్య ఉందని చర్యలు తీసుకోవాలన్నా రు. గోదావరి నుండి తాగునీటి కోసం, ఓహెచ్ఎస్ఆర్ మినీ ట్యాం కుల కొరకు ప్రతిపాదనలు పంపాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఏఈ నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సునీత పోశెట్టి, నాయకులు కిలాజీ, మోహన్, ప్రకాష్, దేవన్న, నందిపేట లక్ష్మణ్ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఇంకుడు గుంత నిర్మాణానికి భూమిపూజ



**నంగునూరు, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఇంకుడు గుంత నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, సర్పంచ్ చేర్యాల రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడం ద్వారా భూగర్భ జలాలను సంరక్షించవచ్చని తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకుతుందని చెప్పారు. దీంతో భూగర్భ జలాల మట్టం పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నీటి ప్రాముఖ్యతను గుర్తించాలని సూచించారు. వర్షపు నీటిని వృథా చేయకుండా సంరక్షించాలని కోరారు. ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంత నిర్మాణానికి ప్రభుత్వం రూ.35 వేల వరకు నిధులు అందిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుశాంత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, వార్డు సభ్యుడు మురళి, నాయకుడు జంగిటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బద్దాపురం రాములు కుటుంబ సభ్యులకు చేనేత సహకార సంఘం ఆర్థిక సహాయం



**పాపన్నపేట,సెప్టెంబర్ 16:(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన పద్మశాలి సంఘం సభ్యులు బద్దాపురం రాములు బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు.ఈవిషయం తెలుసుకున్న పాపన్నపేట చేనేత సహకార సంఘం,పద్మశాలి కులస్తులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన అంత్యక్రియల నిమిత్తం రూ.5000/ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో పాపన్నపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లందేశీ శ్రీనివాస్,నాయకులు కల్లేటి సంగమేశ్వర, కొడపాక శివశంకర్, బద్దపురం సంగమేశ్వర, పల్లె సంగమేశ్వర,పల్లె రాజు,కల్లేటి యుగంధర్, పడిగే కిష్టయ్య,ఆయన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

**నంగునూరు, సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక):**

నంగునూరు మండలం అక్కెనపల్లి పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్లో పీజీటీ కెమిస్ట్రీగా పనిచేస్తున్న డా.యస్. శ్రీనివాస్ ఇటీవల సిద్దిపేట జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మంద జానయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి డా. శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంద జానయ్య మాట్లాడుతూ, డా.యస్. శ్రీనివాస్ తన బోధనా ప్రతిభ, విద్యార్థుల పట్ల అంకితభావం, నిరంతర




కృషితో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందడం పాఠశాలకు గర్వకారణమని అన్నారు. ఆయనకు లభించిన ఈ అవార్డు ఇతర ఉపాధ్యాయులకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అవార్డు గ్రహీత డా. యస్. శ్రీనివాస్ మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం భవిష్యత్తులో మరింత బాధ్యతతో పనిచేస్తానని అన్నారు. ఉపాధ్యాయుల సహకారం, విద్యార్థుల ఆదరణ తన విజయానికి ఎంతో తోడ్పడ్డాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ. శ్రీనివాస్, సి.హెచ్. రాజని, ప్రభాకర్, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొని డా. యస్. శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంబేద్కర్‌పై వివాదాస్పద పుస్తకాన్ని నిషేధించాలి

**-టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి**

**నంగునూరు, సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై హమారా ప్రసాద్ రాస్తున్న పుస్తకాన్ని నిషేధించాలని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నంగునూరులో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక



పాత్ర పోషించారని తెలిపారు. దేశంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. అలాంటి మహనీయుడిపై అసత్యాలు, కల్పిత అంశాలతో పుస్తకం రాయడం సరికాదని యాదగిరి అన్నారు. అంబేద్కర్‌ను అవమానిం చేలా లేదా ఆయన ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్న అంశాలను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. సమాజంలో విద్వేషాలు, అపోహలు పెంచే విధంగా ఎలాంటి ప్రచురణలు ఉండకూడదని అన్నారు. సంబంధిత అధికారులు పుస్తకంలోని అంశాలను పరిశీలించాలని కోరారు. అభ్యంత రకరమైన విషయాలు ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ విలువలను, సామాజిక న్యాయ స్ఫూర్తిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు, అవమానకరమైన ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని దేవులపల్లి యాదగిరి స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు కోవాలని ఆయన కోరారు.

# అక్కెనపల్లి మోడల్ స్కూల్‌లో హిందీ దివస్ వేడుకలు









**నంగునూరు, సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక):**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో హిందీ దివస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మంద జానయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంద జానయ్య మాట్లాడుతూ, భారతదేశం భిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమన్నారు. ఈ వైవిధ్యంలో హిందీ భాష ప్రజల మధ్య అనుసంధానానికి ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు హిందీతో పాటు తమ మాతృభాషను, ఇతర భారతీయ భాషలను గౌరవిస్తూ బహుభాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. “మాతృభాష మనకు మూలాలను ఇస్తుంది, హిందీ దేశంలోని అనేక ప్రాంతాలతో అనుసంధానం చేస్తుంది, ఇంగ్లీష్ ప్రపంచంతో అనుసంధానం చేస్తుంది” అని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయుడు డా.ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ, హిందీ భాష భారతీయ సంస్కృతి, సాహిత్యం, సంప్రదాయాలతో ముడిపడి ఉందన్నారు. “భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతికి ప్రత్యేకత. హిందీ భాష దేశంలోని ప్రజలను అనుసంధానించే వారధిగా నిలుస్తోంది” అని పేర్కొన్నారు. భాష ద్వారా దేశంలోని విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను మరింతగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. హిందీ ఉపాధ్యాయులు ముంతాజ్, షబానా హిందీ దివస్ ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. హిందీ భాషను ఆసక్తితో నేర్చుకోవడంతో పాటు దేశంలోని భాషా వైవిధ్యాన్ని గౌరవించాలని సూచించారు. పీజీటీ సి.హెచ్. రజని మాట్లాడుతూ, భాషలు అనేకమైనప్పటికీ భావం ఒక్కటేనని, “భారతదేశం ఒక్కటే” అనే స్ఫూర్తితో అన్ని భాషలను గౌరవిస్తూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ. శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీనివాస్, నర్సయ్య, భానురేఖ తదితరులు చురుకుగా పాల్గొన్నారు. హిందీ భాష ప్రాధాన్యతతో పాటు భారతీయ సంస్కృతిలోని వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# కామారెడ్డి ట్రాఫిక్ పోలీసు లు ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక):**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోవినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినాయక చవితి వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసు అధికారులు చేపడుతున్న చర్యలను ఆయన అభినందించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తూ పండుగను ఆనందోత్సాహాలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతర పోలీసు అధికారులు, భక్తులు పాల్గొన్నారు. గణేష్ నిమజ్జనం రూట్ మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ గణేష్ నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిమజ్జనం కోసం రూపొందించిన రూట్ మ్యాప్‌ను ప్రత్యేక బస్సులో ప్రయాణిస్తూ పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా గణేష్ విగ్రహాల ఊరేగింపుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలు, ట్రాఫిక్




మళ్లింపులు, భద్రతా ఏర్పాట్లపై అధికారులు సమీక్షించారు. ప్రధాన మార్గాల్లో భక్తులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల అధికారులకు సహకరించి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, తహసిల్దార్ హిమబిందు, సీఐ నరహరి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర

-కామారెడ్డి జిల్లా కలెక్టర్ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, సెప్టెంబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)






నషా ముక్త్ భారత్ అభియాన్, సైబర్ సెక్యూరిటీపై వార్తలాప్ మీడియా పి ఐ జి ద్వారా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బుధవారం వర్క్‌షాప్ జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమైన కార్యక్రమాలు, ముఖ్యంగా సామాజిక సంక్షేమం, ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఌ మేజిస్ట్రేట్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్, ఐఏఎస్ అన్నారు. కామారెడ్డిలో నిర్వహించిన 'వార్తలాప్' మీడియా వర్క్‌షాప్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాల సమాచారం, అవగాహనా సందేశాలను విస్తృత ప్రజానీకానికి చేరవేయడంలో సమర్థవంతమైన కమ్యూనికేషన్, మీడియా ఔట్‌రీచ్ ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ వర్క్‌షాప్‌లో 'నషా ముక్త్ భారత్ అభియాన్', 'సైబర్ సెక్యూరిటీ' అనే రెండు ముఖ్యమైన అంశాలపై చర్చలు జరిగాయి. నషా ముక్త్ భారత్ అభియాన్ పై ఈగల్ ఫోర్స్ డీఎస్పీ శ్రీ సోమనాథం మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. యువత, కుటుంబాలు, సమాజంలోని వివిధ వర్గాలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషించగలదని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద్ రెడ్డి అన్నారు. రెండవ అంశమైన సైబర్ సెక్యూరిటీపై సీ–డాక్ సీనియర్ సైంటిస్ట్ శ్రీ జగదీష్ బాబు మాట్లాడుతూ, సైబర్ ముప్పులు, ఆన్‌లైన్ భద్రత, బాధ్యతాయుతమైన డిజిటల్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించేటప్పుడు సురక్షితమైన పద్ధతులను పాటించాలని సూచించారు. ప్రారంభోపన్యాసంలో పీఐబీ జాయింట్ డైరెక్టర్ డా. మనస్ కృష్ణకాంత్ మాట్లాడుతూ, టియర్–2, టియర్–3 నగరాల్లోని ప్రజలకు చేరువ కావడం, ముఖ్యమైన అంశాలపై ప్రజలను మీడియా ద్వారా చైతన్యపరచడం లక్ష్యంగా సమాచార ఌ ప్రసార మంత్రిత్వ శాఖ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీ ఎన్.వై. గిరి, పీఐబీ మీడియా ఌ కమ్యూనికేషన్ ఆఫీసర్ శ్రీ శివచరణ్ రెడ్డి పాల్గొన్నారు. 'వార్తలాప్' మీడియా వర్క్‌షాప్ లో మీడియా ప్రతినిధులు, సంబంధిత వర్గాలు పాల్గొని ప్రజా ప్రయోజనానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, అవగాహనా సందేశాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేసే అంశాలపై కూడా చర్చ జరిగింది. శిక్షణ తరగతులలో కామారెడ్డి జిల్లాలోని వివిధ పత్రికలు టీవీ పాత్రికేయులు పాల్గొన్నారు.

# పోరాటాల ఫలితంగానే వృద్ధుల సంరక్షణ చట్టంలో సవరణలు

-జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

జగిత్యాల, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):




తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం వృద్ధుల సంరక్షణ చట్టంలో సవరణలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రంలో "కేంద్రం వృద్ధుల సంరక్షణ పాలసీ – సంక్షేమ చట్టానికి సవరణ " అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమ చట్టానికి కేంద్రం సవరణలు చేయాలని ప్రధాన మంత్రికి లక్షలాది పోస్ట్ కార్డులు పంపి ఉద్యమ కార్యాచరణ చేపట్టామన్నారు. ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా వృద్ధుల సంరక్షణ చట్టంలో సవరణలు చేపట్టేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్ దేశాయ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు ఎం. డి. యాకూబ్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్పల్లి అధ్యక్షుడు వొజ్జెల బుచ్చిరెడ్డి, ధర్మపురి అధ్యక్షుడు కండ్ల గంగాదర్, కార్యదర్శి సొదరి దుబ్బేశం, మహిళా కార్యదర్శి కరుణ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలు సేవించ వద్దని మైనర్ డ్రైవింగ్ చేయవద్దని

-సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని

-హెల్మెట్ ఉపయోగంపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేయ వద్దు

-ఎల్లారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ రాజు

కామారెడ్డి, సెప్టెంబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ ఆదేశానుసారం ఎల్లారెడ్డి సబ్–ఇన్స్పెక్టర్ .రాజు ఆదేశాలతో. ఏఎస్సై శ్రీ.బి.దేవా గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930.మాదక ద్రవ్యాల నిర్మూలన టోల్ ఫ్రీ నం.1908 ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని అత్యవసర సమయంలో డైల్ 112కాల్ చేయాలని మహిళలకు రక్షణగా షి టీమ్ ఉంది.షి టీమ్ సెల్ నంబర్8712686094 అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం హెల్మెట్ ధరించాలని దొంగ తనాలపై తగు జాగ్రతలు తీసుకువాలని గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యక్రమం చేయనైనది పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్స్రామంచ తిరుపతియు శేషరావు కానిస్టేబుల్స్ప్రభాకర్ సాయిలుమాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈ కార్యక్రమంలో బ్లూ కోట్స్ పిసి .డి .మహేందర్ గౌడ్ . డబ్ల్యూ పిసి . ఆర్ రచన వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ పట్టణంలోని 41వ వార్డులో గణనాధునికి ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 16:(తెలంగాణ పత్రిక):-





మిర్యాలగూడ పట్టణంలోని 41వ వార్డ్ ఎన్ఎస్పీ క్యాంప్ నందు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష–నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి మాధవి తనయుడు బత్తుల సాయి ప్రసన్న కుమార్ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై, గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మహామండపంలో స్వామివారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి, ప్రాంత ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ?పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని మాధవి ప్రారంభించి, భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని వితరణ చేశారు. మండపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల్లో నాయకులు, స్థానిక ప్రజలు విశేషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్అర్ బ్రదర్స్, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# గ్రామంలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి..సర్పంచ్ మల్లుగారి పద్మ

-విద్యుత్ ప్రజావాణిలో డిఈ ఏఈకి అర్జీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పట్టణ ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ బుధవారం రోజున డిఈ అంజయ్య ఏఈ ఆనంద్ కుమార్ ని కలిసి, గ్రామంలోని దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారం కోసం అవసరమైన పనుల జాబితాను అధికారులకు సమర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ మల్లుగారి పద్మ ప్రధానంగా పరిష్కరించాల్సిన సమస్యలు కోసం మాట్లాడుతూ గాంధీ ఏరియా రెడ్డి కాలనీలకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలి సుభాష్ నగర్‌లో చాలా కాలంగా ఉన్న లో వోల్టేజ్ లూజ్ కనెక్షన్ సమస్యలను పరిష్కరించాలి బరిగెల గూడెం ప్రాంతంలోని పాత ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసివేసి కొత్త ట్రాన్స్ వేయాలి పాత థియేటర్ ప్రాంతంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రజలకు ఇబ్బంది లేకుండా, సురక్షితమైన ప్రదేశానికి తరలించాలి సుభాష్ నగర్, రామాలయం, సీతారాం బజార్, న్యూ బిసి కాలనీ ఎస్సీ కాలనీలలో అవసరమైన చోట కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, వీధి దీపాలను ఏర్పాటు చేయాలి బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రదేశాల్లో అవసరమైన కొత్త విద్యుత్ స్తంభాలు వీధి దీపాలు ఏర్పాటు చేయాలి గంభీరావుపేట గ్రామంలోని అన్ని వార్డుల్లో అవసరమైన చోట లో వోల్టేజ్ లూజ్ కనెక్షన్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలి విద్యుత్ అధికారులు మాట్లాడుతూ సర్పంచ్ వివరించిన సమస్యలను పరిశీలించి అన్ని సమస్యలను పరిగణలోకి తీసుకొని క్రమబద్ధమైన విధానం ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

## సామూహిక సెలవు పై వెళ్ళుటకు ఎంపీడీవోకు వినతిపత్రం




మెదక్ జిల్లా చిన్న శంకరంపేట సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)

చిన్నశంకరంపేట: పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ఐదు నెలలుగా వేతనాలు రాలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కోరుతూ, తెలంగాణ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ మెదక్ జిల్లా కోశాధికారి ఎస్. రామస్వామి ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో దామోదర్ కు వినతిపత్రం అందించి సామూహిక సెలవులపై వెళుతున్నట్లు తెలిపారు. కంప్యూటర్ ఆపరేటర్ నిదురబోయిన రాజు మాట్లాడుతూ, ఐదు నెలల నుండి వేతనం రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. కాగా నార్సింగి మండలంలో విధులు నిర్వహిస్తున్న సోమరామస్వామి పేరు నేటి వరకు ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ బిల్ సెక్షన్ యందు యాడ్ కాలేదని ఆయన తెలిపారు ఇప్పటికైనా స్పందించి వేతనాలు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు యామ రాజుకు సన్మానం




నంగునూరు, సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక):

నంగునూరు మండలం పాలమాకుల ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు యామ రాజును బుధవారం పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఇటీవల ఆయన సిద్దిపేట జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ శ్రీమతి హైమావతి చేతుల మీదుగా యామ రాజు అవార్డును అందుకున్నారు. బుధవారం పాలమాకుల ఉన్నత పాఠశాల ఆవరణలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పి.ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం యామ రాజును సన్మానించింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి. ప్రభాకర్ రావు యామ రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల బలోపేతానికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమూద్ ఆలీ, పార్థసారథి, నాగరాజు, హరికృష్ణ, మురళీధర్ రెడ్డి, యాదయ్య, లలిత భవాని తదితరులు పాల్గొన్నారు.

## లోధా/లోధి సామాజిక వర్గంపై బీసీ కమిషన్ విచారణ

కామారెడ్డి, సెప్టెంబర్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఆదేశాల మేరకు తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ , సభ్యులు రాపోలు జయప్రకాష్ , తురుమలగిరి సురేందర్ , శ్రీమతి డా. బాలలక్ష్మి రంగు పిట్లం మండలాన్ని సందర్శించి లోధా/లోధి సామాజిక వర్గానికి సంబంధించిన అంశాలపై విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ , సభ్యులు, బీసీ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి, బీసీ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్‌తో కలిసి ఉదయం సుమారు 11:00 గంటలకు పిట్లం చేరుకున్నారు. అనంతరం పిట్లంలోని సాయి గార్డెన్స్‌లో విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 350 మంది లోధా/లోధి సామాజిక వర్గ సభ్యులు హాజరై తమ సమస్యలు, అభ్యర్థనలు మరియు వివిధ అంశాలను బీసీ కమిషన్ గౌరవ ఛైర్మన్, సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సభ్యులు లోధా/లోధి సామాజిక వర్గ సభ్యులతో పాటు ఇతర సామాజిక వర్గాల సభ్యులతో కూడా మాట్లాడి, కమిషన్‌కు సమర్పించిన వినతులు సంబంధిత అంశాలపై వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్, పిట్లం సర్పంచ్, బాన్సువాడ ఆర్డీవో, పిట్లం తహసీల్దార్, పిట్లం ఎంపీఓ, బీసీ నాయకులు, డీబీసీడీఓ, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. లోధా/లోధి సామాజిక వర్గానికి సంబంధించిన అంశాలపై నిర్వహించిన విచారణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.

# జీడిమెట్లలో జనావాసాల మధ్య మురుగు ముప్పు

-కాలువా.. లేక చెత్తకుప్పాలా? కళ్లముందే కుళ్లుతున్న ప్రజల ఆరోగ్యం
-మురుగు నీటిలో ప్లాస్టిక్ వ్యర్థాల గుట్టలు..
-దుర్వాసన, దోమల బెడదతో స్థానికుల అవస్థలు
-పారిశ్రామిక ప్రాంతంలో నివాసాల మధ్యే ఈ దుస్థితిపై అధికారుల దృష్టి ఎప్పుడు?

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16:

పారిశ్రామిక ప్రాంతంగా పేరొందిన జీడిమెట్లలో జనావాసాల మధ్య మురుగు కాలువలు ప్రజలకు శాపంగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరిశ్రమలు, నివాస ప్రాంతాలు కలిసిన ప్రాంతాల్లో మురుగు నీటి పారుదల సక్రమంగా లేకపోవడంతో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడం, చెత్త పేరుకుపోవడం స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. తాజాగా కనిపించిన దృశ్యాలు పరిస్థితి తీవ్రతను కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నాయి.



**కాలువలో నీరా.. లేక చెత్తతో పేరుకున్న సముద్రమా?**

జీడిమెట్లలోని జనావాసాలకు ఆనుకుని ఉన్న కాలువలో పెద్దఎత్తున ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ఇతర వ్యర్థాలు పేరుకుపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. వాటి మధ్యలో మురుగు నీరు నిలిచిపోయి నల్లగా మారింది. మరో ప్రాంతంలోనూ కాలువలో మురుగు నీరు నిలిచిపోయి, పైన నాచు, చెత్త పేరుకుపోయిన పరిస్థితి కనిపిస్తోంది. ఒకవైపు ఇళ్లలో ప్రజలు నివసిస్తుండగా.. మరోవైపు వారి ఇళ్లకు ఆనుకునే మురుగు కాలువలో రోజుల తరబడి నీరు నిలిచి ఉండటం ఆందోళన కలిగిస్తోంది. కాలువ శుభ్రం చేయకపోవడం, వ్యర్థాలను తొలగించకపోవడం, మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు లేకపోవడంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

**దోమలకు నిలయంగా మారుతున్న నిలువ ఉన్న నీరు**

నిలిచిపోయిన నీరు దోమల వృద్ధికి అనుకూల పరిస్థితులను కల్పించవచ్చని జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (చీజణజ) పేర్కొంటోంది. ముఖ్యంగా నిల్వ నీరు డెంగ్యూ వ్యాప్తికి కారణమయ్యే దోమల పెరుగుదలకు అనుకూలంగా మారే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అప్రమత్తత అవసరం. డెంగ్యూ వచ్చినప్పుడు సాధారణంగా జ్వరం, తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కండరాలు-కీళ్ల నొప్పులు, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు కనిపించవచ్చు.

**మురుగు నీటితో మరో ముప్పు.. ప్రభలుతున్న కలుషిత నీటి వ్యాధులు...**

మురుగు నీరు, చెత్త సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉంటుంది. ఔనూ ప్రకారం, కలుషిత నీరు, పారిశుద్ధ్య లోపాలు విరేచనాలు, కలరా, డిసెంట్రీ, హెపటైటిస్-ఏ, టైఫాయిడ్, పోలియో వంటి వ్యాధుల వ్యాప్తికి సంబంధం కలిగి ఉంటాయి. కలరా: తీవ్రమైన నీళ్ల విరేచనాలు, వాంతులు, శరీరంలో నీరు-లవణాలు తగ్గడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. చికిత్స ఆలస్యమైతే తీవ్ర డీహైడ్రేషన్ ప్రమాదం ఉంటుంది. టైఫాయిడ్: దీర్ఘకాలిక జ్వరం, బలహీనత, తలనొప్పి, కడుపు నొప్పి, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. సురక్షితమైన నీరు, పారిశుద్ధ్యం లేని ప్రాంతాల్లో టైఫాయిడ్ ప్రమాదం పెరుగుతుందని ఔనూ పేర్కొంటోంది. విరేచనాలు: తరచుగా నీళ్ల విరేచనాలు, కడుపు నొప్పి, వాంతులు, డీహైడ్రేషన్ వంటి సమస్యలకు దారితీయవచ్చు. కలుషిత ఆహారం లేదా తాగునీటి ద్వారా ఇలాంటి ఇన్ఫెక్షన్లు వ్యాపించవచ్చు.

**మురుగు నీటికి దగ్గరగా ఉంటే తస్మాత్ జాగ్రత్త**

కలుషిత నీరు లేదా తడి మట్టితో సంబంధం ఉన్న ప్రాంతాల్లో లెప్టోస్పిరోసిస్ వంటి ఇన్ఫెక్షన్లకు కూడా అవకాశం ఉంటుంది. చీజణజ సమాచారం ప్రకారం, జంతువుల మూత్రంతో కలుషితమైన నీరు లేదా తడి మట్టితో మనుషులకు ఈ వ్యాధి సోకే అవకాశం ఉంది. జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు వంటి లక్షణాలతో ప్రారంభమై కొన్ని సందర్భాల్లో కాలేయం, మూత్రపిండాలు తదితర అవయవాలపై ప్రభావం చూపవచ్చు.

**అధికారులు ఏం చేస్తున్నారు?**

జనావాసాల మధ్య ఇలాంటి పరిస్థితి ఏర్పడితే కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, మురుగు నీరు నిలవకుండా ప్రవాహాన్ని పునరుద్ధరించడం, దోమల నియంత్రణ చర్యలు చేపట్టడం, అవసరమైతే కాలువ నిర్మాణాన్ని పరిశీలించడం అత్యవసరం. అంతేకాకుండా మురుగు నీరు తాగునీటి పైపులు లేదా బోర్‌వెల్ ప్రాంతాలకు చేరే అవకాశం ఉందా? కాలువలోకి ఎక్కడి నుంచి మురుగు వస్తోంది? వ్యర్థాలను ఎవరు వేస్తున్నారు? నీటి నిల్వకు కారణమైన అడ్డంకి ఏమిటి? అన్న అంశాలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. ప్రజలు వ్యాధుల బారిన పడిన తర్వాత స్పందించడం కంటే.. వ్యాధులు ప్రబలే పరిస్థితి ఏర్పడకముందే చర్యలు తీసుకోవడం ప్రజారోగ్య పరిపాలనలో కీలకం. ఔనూ కూడా సురక్షితమైన నీరు, సరైన పారిశుద్ధ్య నిర్వహణ ద్వారా నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను గణనీయంగా నివారించవచ్చని పేర్కొంటోంది.

**ఫోటోలు చెబుతున్న వాస్తవం ఇదే..**

ఒకవైపు నివాస గృహాలు.. మరోవైపు చెత్తతో నిండిన మురుగు కాలువ. ఒకవైపు ప్రజల ఆరోగ్యం.. మరోవైపు రోజుల తరబడి నిలిచే మురుగు నీరు. ఇది కేవలం పారిశుద్ధ్య సమస్య కాదు.. ప్రజారోగ్యానికి సంబంధించిన అంశం. జీడిమెట్లలోని సంబంధిత అధికారులు ఈ ప్రాంతాన్ని తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి, కాలువను శుభ్రం చేయడంతో పాటు నిల్వ నీటిని తొలగించి, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే.. మురుగు కనిపించిన వెంటనే స్పందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

# విమోచన స్ఫూర్తితో కదం తొక్కిన మహిళా శక్తి

-చార్మినార్ నుంచి సర్దార్ పటేల్ విగ్రహం వరకు బీజేపీ మహిళా మోర్చా స్కూటీ ర్యాలీ

తెలంగాణ పత్రిక, హైదరాబాద్, సెప్టెంబర్ 16:

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంగళవారం 'మహిళా శక్తి స్కూటీ ర్యాలీ' నిర్వహించారు. చార్మినార్ సమీపంలోని శ్రీ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ.. అసెంబ్లీ సమీపంలోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహం వరకు కొనసాగింది. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు, కార్యకర్తలు స్కూటీలపై పాల్గొన్నారు. తెలంగాణ విమోచన పోరాటంలో మహిళలు పోషించిన పాత్ర, త్యాగాలను స్మరించుకుంటూ ర్యాలీ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ర్యాలీలో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు పాల్గొన్నారు. భాగ్యలక్ష్మి ఆలయంలో పూజల అనంతరం వారు ర్యాలీలో పాల్గొని మహిళా నాయకులు, కార్యకర్తలను ఉత్సాహపరిచారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహం వద్దకు చేరుకున్న అనంతరం నాయకులు నివాళులర్పించారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన నేపథ్యంలో సెప్టెంబర్ 17ను విమోచన దినంగా గుర్తుచేసుకుంటున్నామని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. విమోచన పోరాటంలో పాల్గొన్న వీరుల త్యాగాలను నేటి తరానికి గుర్తుచేయడంతో పాటు, వారి స్ఫూర్తితో దేశ ప్రగతిలో మహిళలు మరింత భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు.



# రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమిషనర్

మందమర్రి మండలం (రామకృష్ణాపూర్) : తెలంగాణ పత్రిక

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్, సీఐ రమేష్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమబద్ధంగా ఉంచడంతో పాటు వాటికి సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేసి నిర్వహించాలని సూచించారు. రిసెప్షన్ కేంద్రం సిబ్బందితో మాట్లాడి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సిబ్బంది బ్యారక్‌ను తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచాలని అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. స్టేషన్ రైటర్ సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి వ్యక్తిగత శాఖాపరమైన అంశాలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా నమోదవుతున్న నేరాలుపెండింగ్ కేసులు దర్యాప్తు పురోగతి రౌడీషీటర్లు హిస్టరీషీటర్ల కదలికలు,విజిబుల్ పోలీసింగ్ పెట్రోలింగ్ తదితర అంశాలపై స్టేషన్ ఎస్ఐను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారు, బాధితుడితో మర్యాదపూర్వకంగా మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు.వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ కీలకమైన ప్రాంతంలో ఉందని,హైవే,రైల్వే స్టేషన్‌తో పాటు కొత్త కాలనీలు అభివృద్ధి చెందుతున్నందున శాంతిభద్రతలు రహదారి భద్రత మహిళల భద్రత మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీపీ సూచించారు. ముఖ్యంగా రైలు రోడ్డు మార్గాల ద్వారా జరిగే గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు నిఘా సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయించి ఆస్తి నేరాల నియంత్రణలో మంచి ఫలితాలు సాధిస్తున్న పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించారు. కొత్త కాలనీల్లో వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ బ్లూకోట్స్ సిబ్బంది క్రమం తప్పకుండా పర్యటించి భద్రతా పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. వృద్ధుల భద్రత కోసం ప్రత్యేక ప్రామాణిక కార్యాచరణ విధానం ఎస్వోపి రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు పోలీస్ స్టేషన్ నిర్వహణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఐ ఎస్ఐలకు సూచించారు. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ నిర్వహణ బాగుందని పేర్కొంటూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సీపీ ఆదేశించారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయం, దక్షిణ ప్రాంగణంలో డిబేట్ కార్యక్రమం



కామారెడ్డి, సెప్టెంబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణపై ఒక చారిత్రక దృక్పథంఅనే అంశము పై డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ ఆధ్వర్యంలో డిబేట్ కార్యక్రమం నిర్వహించారు . ఓపెన్ డిబేట్లో వక్తలుగ దేమే రాజారెడ్డి, మద్ది చంద్ర కాంత్ రెడ్డీ, సుధాకర్ పాల్గొన్నారు. దేమే రాజారెడ్డి మాట్లాడుతూ నిజాం గురించి అతని లైఫ్ స్టైల్ గురించి రజాకార్ల అరాచకాల గురించి క్లుప్తంగా పేర్కొన్నారు.స్వయంగ రజాకార్ల ను చూసిన వ్యక్తి గ చెబుతున్న నిజాం రజాకార్లను ఆపాలి అనుకుంటే ఆపేవాడు కానీ ఆపలేదు అలానే పాకిస్తాను తో సీక్రెట్ గ రిలేషను కొనసాగించటం ,సంపదను పూర్తిగా పాక్ కి తరలించడం, స్టాండ్ స్టీల్ అగ్రిమెంట్ ను అతిక్రమించటం వల్లనే ఇండియన్ యూనియన్ హైదరాబాద్ స్టేట్ పై దాడి చేసి ఇండియన్ యూనియన్ లో కలిపాయి అని పేర్కొన్నాడు. మరో వక్త ఏం.సుధాకర్ మాట్లాడుతూ చరిత్ర అంటే తేదీలు కాదు చరిత్ర అంటే ప్రజలుఎలా భావిస్తారు ఎలా గుర్తుంచుకుంటారో అదే చరిత్ర అని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 ప్రత్యేకతను మరియు తెలంగాణ సాయుధ పోరాటంలో రైతులే పిరంగులై తుపాకులై దొరలకు వ్యతిరేకంగ పోరాటం చేశారు. నైజాం కి వ్యతిరేకంగ వచ్చిన యూనియన్ ఆర్మీ తెలంగాణ సాయుధపోరాట నాయకులను పొట్టనబెట్టుకుంది. ఇది ఏనాటికి విద్రోహ దినమే అని పేర్కొన్నాడు. చరిత్రలో తెలంగాణ విమోచన దినానికి ప్రత్యేక స్థానం ఉంది అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. మహారాష్ట్ర గవర్నమెంట్ సెప్టెంబర్ 17 ని మరత్వాడ సంగ్రామ ముక్తి దివస్ గ 1957 నుండి సెలెబ్రేట్ చేస్తున్నారు. కర్ణాటక గవర్నమెంట్ కూడ సెప్టెంబర్ 17 నీ హైదరాబాద్ కర్ణాటక విభజన దినోత్సవంగ నిర్వహిస్తున్నారు. కానీ తెలంగాణ లో కూడ యిప్పటికైనా తెలంగాణ స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించాలి అని డా. పోతన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్ , వెంకటరెడ్డి డా. మహిపాల్ డా. కనకయ్య డా శ్రీను డా. ఆఫ్రీన్ మేడమ్.శ్రీకాంత్ గౌడ్ డా. యాలాద్రి. విజయ్ సార్.డా నర్సయ్య. శ్రీకాంత్ సార్.డా .శ్రీమాత యితర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో హిందీ దినోత్సవం




మెదక్ జిల్లా. చిన్న శంకరంపేట.సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)

చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని మాడల్ స్కూల్లో బుధవారం హిందీ దినోత్సవము జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ఇటీవల గవర్నర్ చేతుల మీదుగా పిహెచ్డి పట్టా అందుకున్న డాక్టర్ హలవత్ మోహన్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వీరికి ప్రిన్సిపాల్ వాణి కుమారి ఉపాధ్యాయులు విజయ్ కుమార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాణికుమారి వైస్ ప్రిన్సిపాల్ లింగమయ్య విజయకుమార్ తోపాటు తదితరులు ఉన్నారు.

## ఎండి కాలనీ విద్యార్థినీ విద్యార్థులకు స్టేషనరీ కిట్స్ బహూకరణ



కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఈరోజు మహాత్మా నగర్ జడ్.పి.హెచ్.ఎస్ ఎండి కాలనీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నిన్న ఇంజనీరింగ్ డే సందర్భంగా తెలంగాణ ఇంజనీరింగ్ గాడ్జెట్స్ ఇంజనీర్స్ ప్రతి విద్యార్థికి స్టేషనరీ కిడ్స్ బహుకరించారు ఈ ప్రోగ్రాం లో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్ భాస్కర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు సిఆర్పి నరోత్తం గారు పాల్గొన్నారు

# నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 'కంటి' అద్దాల పంపిణీ







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16

నవ లిమిటెడ్, పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా పాల్వంచ ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత పాల్వంచ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ కార్యాలయం తరపున ముఖ్యఅతిథిగా చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ టి.రామారావు విచ్చేశారు. గత నెలలో '14'ప్రభుత్వ పాఠశాలలలో నవ లిమిటెడ్ ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల, కంటి వైద్య శిబిరంలో 1400 మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా 170 మందికి ఉచితంగా మందులు అందజేసిన అనంతరం,నేడు 'కంటి' అద్దాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ టి.రామారావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి 'నవ లిమిటెడ్' చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ హెడ్ డి. సుధాకర్ మాట్లాడుతూ నవ లిమిటెడ్ చేస్తున్న ఆరోగ్యం , విద్యా,జీవనోపాధి కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమానికి సివిల్ హెడ్ పి.గోపాలకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యారాలు ఎస్.ప్రభావతి, ఇతర పాఠశాలల టీచింగ్ సిబ్బంది, సిఎస్ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 154 మంది కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక...

# రెండు రోజుల్లో 61 మందికి విజయవంతంగా శస్త్రచికిత్సలు

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)సెప్టెంబర్ 16





కడ్తాల్‌లో నిర్వహించిన సుంకిరెడ్డి 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కడ్తాల్‌లోని ఎం.బి.ఏ. గార్డెన్స్‌లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో శంకర నేత్రాలయ, చెన్నై వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఆరు రోజుల పాటు ఈ శిబిరాన్ని నిర్వహించారు. కడ్తాల్ మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కంటి వైద్య సేవలను వినియోగించుకున్నారు. శిబిరం చివరి రోజు కూడా భారీగా ప్రజలు హాజరుకావడంతో ఎం.బి.ఏ. గార్డెన్స్ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఒక్కరోజే 1,500 మందికి పైగా శిబిరాన్ని సందర్శించారు.

**ఆరు రోజుల్లో వేలాది మందికి కంటి వైద్య సేవలు**

ఆరు రోజుల వ్యవధిలో మొత్తం 5,740 మందికి పైగా ప్రజలు శిబిరాన్ని సందర్శించగా, 3,702 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన 2,350 మందికి పైగా ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు. కంటి శుక్లాల సమస్య ఉన్న 154 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు.

**చివరి రోజూ భారీ స్పందన**

శిబిరం చివరి రోజైన బుధవారం ఒక్కరోజే 1,500 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. వారిలో 940 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా, 680 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు అందించారు. అదేవిధంగా 25 మంది కంటి శుక్లాల బాధితులను ఆపరేషన్లకు ఎంపిక చేశారు.

**సెప్టెంబర్ 19 వరకు కంటి శుక్లాల ఆపరేషన్లు**

కంటి పరీక్షల ప్రక్రియ ముగిసినప్పటికీ, కంటి శుక్లాల ఆపరేషన్ల ప్రక్రియ సెప్టెంబర్ 19 వరకు కొనసాగనుంది. ఇప్పటికే రెండు రోజులలో 61 మంది పేషెంట్లకు విజయవంతంగా కంటి శుక్లాల శస్త్రచికిత్సలు నిర్వహించారు. రెండో రోజు ఎంపికైన వారిలో 29 మందికి విజయవంతంగా ఆపరేషన్లు పూర్తయ్యాయి. పేదోడి కళ్లలో వెలుగులు నింపడమే లక్ష్యం: సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కడ్తాల్‌లో ఆరు రోజులుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి లభించిన స్పందన ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. చివరి రోజు సైతం 1,500 మందికి పైగా ప్రజలు హాజరుకావడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య సేవలకు ఉన్న అవసరం స్పష్టమవుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలు కంటి వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి ప్రాంతంలోనే ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ద"పేదోడి కళ్లలో వెలుగులు నింపడమే మా సేవా సంకల్పం. ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ నిరంతరం కొనసాగిస్తాం" అని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సేవా కార్యక్రమాన్ని అభినందించిన మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య సేవలను ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఆరు రోజుల పాటు భారీ స్థాయిలో శిబిరాన్ని నిర్వహించి వేలాది మందికి కంటి పరీక్షలు చేయించడం, అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందించడం, కంటి శుక్లాల సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించడం గొప్ప సేవా కార్యక్రమమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కంటి వైద్యం ఖర్చుతో కూడుకున్న అంశంగా మారుతున్న నేపథ్యంలో, వారి ప్రాంతంలోనే పరీక్షలు, కంటి అద్దాలు, ఆపరేషన్ల సదుపాయం కల్పించడం ద్వారా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఎంతోమంది పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు.దప్రజల అవసరాలను గుర్తించి ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని దశరథ్ నాయక్ ఆకాంక్షించారు.

**పలువురు నాయకుల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కడ్తాల్ మండల అధ్యక్షుడు పోతుగంటి శంకర్, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌లు సేవ్య నాయక్, ప్రియ రమేష్, శ్రీను నాయక్, మాజీ ఎంపీపీ పంతు నాయక్, మాజీ సర్పంచ్‌లు హరిచంద్, భూనాద్, ఉప సర్పంచ్ పండు నాయక్, వార్డు సభ్యులు నాగార్జున, దేవుల, సీనియర్ నాయకులు గోపాల్, శక్రూ, శ్రీను, జగన్, బీక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్‌లో 1 మెగావాట్ పీఎం కుసుమ్ సౌర విద్యుత్ ప్లాంట్ ప్రారంభం

ఆత్మకూర్, సెప్టెంబర్ 16: (తెలంగాణ పత్రిక):



ఆత్మకూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన 1 మెగావాట్ పీఎం కుసుమ్ సౌర విద్యుత్ ప్లాంట్‌ను చీఫ్ ఇంజనీర్ కాసిడి గౌతమ్ రెడ్డి, హన్మకొండ సూపరింటెండెంట్ ఇంజనీర్ సౌమ్యా నాయక్, పరకాల ఆర్డీవో డీఎస్ వెంకన్న ప్రారంభించారు. పవర్ జనరేటర్ తాటిపర్తి జితేందర్ రావు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రాజెక్టు ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి పెరగడంతో పాటు రైతులకు పగటిపూట నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని అధికారులు తెలిపారు. పునరుత్పాదక ఇంధన వినియోగం పెంపుతో విద్యుత్ రంగంలో స్థిరమైన అభివృద్ధికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆపరేషన్ డీఈ మల్లికార్జున్, డివిజనల్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, ఆత్మకూర్ ఎమ్మార్వో, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో.... అందుబాటులోకి రాని పోస్టు మార్టం గది

**-జిల్లా వైద్యా అధికారులకు సీపీఐ ఎం ఎల్ వినతి**

పాలకుర్తి,సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక):



పాలకుర్తిలో అనేక ఏళ్లుగా మంజూరయ్యి ప్రజల సేవలో లేని పోస్ట్ మార్టమ్ సౌకర్యం కల్పించాలని, ఆసుపత్రిలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కారం చేయాలనీ సీపీఐ ఎం ఎల్ లిబరేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్యధికారులను కలిసి వినతి పత్రం ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య మాట్లాడుతూ అనేక ఏళ్లుగా పోస్టు మార్టం గది,దానికి అవసరమైన ఎక్విప్మెంట్స్ మంజూరి అయ్యి ఉన్నప్పటికీ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం మూలంగా ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని, పరికరాలు కూడా తుప్పుపట్టి పోయే ప్రమాదం వున్నదని తక్షణమే పోస్ట్ మార్టమ్ సౌకర్యం ఏర్పాటు చేయాలనీ,కొత్తగా నిర్మిస్తున్న హాస్పిటల్ పనుల వలన ఓపి రోగులను గంటల తరబడి ఎండలో నిలబెట్టి ఓపి చిట్టీలు ఇవ్వడం సరికాదని వారు జిల్లా వైద్యాధికారులైన డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ వాణి శ్రీ,డిసి హెచ్ ఎస్ డాక్టర్ సంధ్య,మెడికల్ సూపరింటే డెంట్ డాక్టర్ శ్రీనివాస్ లకు రాత పూర్వకంగా వివరించారు.రోగులకు అందిస్తున్న రోగ నిర్ధారణ పరీక్షల రిపోర్ట్ లు సకాలంలో అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు.అయితే మొత్తం జిల్లా వ్యాపితంగా రిపోర్ట్ లు ఇవ్వడం లో కొంత జాప్యం జరుగుతున్నాదని దాని లోపాలు త్వరలో సరి చేస్తామని సూచించారు.జిల్లా వైద్యాధికారులు. పిహెచ్ సి. సిహెచ్ సి హాస్పిటల్ ను వేరు వేరు చేయాలనీ కోరగా కొత్త బిల్డింగ్ తధనంతరం విభజిస్తామని హామీ ఇచ్చారు.అయితే ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఓపి చిట్టీలు అందించలేక పోతున్నామని ప్రయివేట్ అప్పులు చేసి మరి ఓపి చిట్టి లు ప్రింటింగ్ చేయిస్తున్నామని వారు అన్నారు.రోగులకు అవసరమైన నిధులు ఇవ్వలేని విషయం లో స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలని సాంబయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఆ పార్టీ మండల కార్యదర్శి కొనుకటి కళింగరాజు,కోతి సుధాకర్,గాయల బాబు,మంకాళి కార్తీక్,పెద్ది రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణ బిఆర్ఎస్ యూత్‌అధ్యక్షుడు చెలిమెల భాను ప్రసాదును అరెస్ట్ చేసిన పోలీసులు



కామారెడ్డి ,సెప్టెంబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణ పోలీసులు బుధవారం పంచముఖి హనుమాన్ కాలనీ లో గల బి ఆర్ ఎస్ యువజన నాయకుడు భాను ప్రసాద్ ఇంటికి వెళ్లి బలవంతంగా అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు .ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ యూత్ కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు చెలిమెల భాను ప్రసాద్ నేత మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులను చూస్తే భయం ఎందుకు అని ప్రశ్నించారు అరెస్టులతో మీరు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేసేవరకు మీకు ప్రజా క్షేత్రం లో శిక్ష తప్పదు అన్ని హెచ్చరించారు బిఆర్ఎస్ ప్రజాప్రతితులను రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడానికి తీవ్రంగా ఖండించారు ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు పోరాడే హక్కు ఉన్నదని ఈ హక్కును కాలు రాస్తున్న రేవంత్ సర్కార్కు ప్రజలు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తారని హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రంలో రైతులు విద్యార్థులు యువకులు మహిళలు ఉద్యోగులు రికార్డు ఉద్యోగులు మోసం చేస్తున్న ఏకైక సర్కార్ ఈ దేశంలో రేవంత్ సర్కార్ నంబర్ 1 గా ఉన్నదని అన్నారు అక్రమ అరెస్టులతో బిఆర్ఎస్ నాయకుల్ని ఏమి చేయలేని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు 420 ఆమ్లెట్ అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజాక్షేత్రంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తారని రేవంత్ రెడ్డి సర్కార్ కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి జరుపుకోవాలి

**-మార్చాల యువ నాయకులు కొండోజు భార్గవ చారి**

తెలంగాణ పత్రిక (బుధవారం/ కల్వకుర్తి) సెప్టెంబర్ 16



వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కొండోజు భార్గవ చారి పిలుపునిచ్చారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా గణనాథుడిని భక్తులు ఆరాధిస్తారని, వినాయక చవితి సందర్భంగా ప్రతి రోజూ నియమ నిష్ఠలతో పూజలు నిర్వహించి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు,అలాగే మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించి పర్యావరణాన్ని పరిరక్షించాలని, నిమజ్జనం సమయంలో భద్రతా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఉత్సవ నిర్వాహకులు పోలీసు, మున్సిపల్ అధికారుల సూచనలు పాటిస్తూ శాంతియుతంగా వేడుకలు నిర్వహించాలని తెలిపారు.భక్తితో పాటు సామాజిక బాధ్యత, సోదరభావం, ఐక్యతను చాటేలా వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని కొండోజు భార్గవ చారి కోరారు.

## నాగార్జునసాగర్ ఎడమ కాలువలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 16:(తెలంగాణ పత్రిక):-

నాగార్జునసాగర్ ఎడమ కాలువలో వేములపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రోజు మహిళ మృతదేహం లభ్యమయింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నాగార్జునసాగర్ ఎడమ కాలువలో గోదావరి గూడెం దగ్గర గుర్తుతెలియని మహిళా మృతదేహం కాలువలో నీటిలో కోట్టుకుని రాగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీ లో గుర్తింపు నిమిత్తం మృతదేహాన్ని భద్రపరిచారు. ఆమె వయసు సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉండవచ్చునని అంచనా బూడిద రంగు టాపు బ్రౌన్ రంగు ప్యాంట్ దుస్తులు వేసుకుంది సుమారు 5 అడుగుల ఎత్తు ఉంది ఈ మహిళ ఆచూకీ తెలిపిన ఎవరైనా తప్పిపోయినట్టు తెలిపిన దయచేసి వెంటనే వేములపల్లి పోలీస్ స్టేషన్ను సంప్రదించగలరు ఎస్సై వేములపల్లి సెల్ నెంబర్ 8712670190 పోలీస్ స్టేషన్ నెంబర్ 8712670808. లను సంప్రదించగలరు.

## ప్రజా సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చాం

**-సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**

తెలంగాణ పత్రిక బుధవారం (కల్వకుర్తి, సెప్టెంబర్ 16)



ఆస్తులు పెంచుకోవాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి రాలేదని, ప్రజా సేవ చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చామని తలకొండపల్లి మండలం పడకల్ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి అన్నారు.గ్రామ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తామన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయం చేసుకుంటామని, గ్రామ అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేస్తామని సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## రోడ్లు గోతులమయమైన పట్టించుకోని అధికారులు

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని సంఘీగూడ చౌరస్తా వద్ద రోడ్లు మరి అద్వానంగా మారాయి. పెద్ద పెద్ద గుంతలు గోతులుగా ఏర్పడినప్పటికీ ఎటువంటి మరమ్మతులు చేయకపోవడంతో స్థానిక ప్రజలు అధికారుల తీరు పట్ల మండిపడుతున్నారు. ప్రాణ నష్టం జరిగితే కానీ గోతులను పూర్చరా అంటూ అధికారుల తీరును విమర్శిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బాలుడి కుటుంబానికి అండగా కొట్ర సర్పంచ్ శారద చెన్నయ్య



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) । సెప్టెంబర్ 16, బుధవారం.

వెల్దండ మండలం కోట్ర గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు ఈశ్వరమ్మ మనవడు హర్షవర్ధన్ అనారోగ్యంతో మృతి చెందడంతో సర్పంచ్ షాంపూరి శారద చెన్నయ్య వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన సర్పంచ్ శారద చెన్నయ్య, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఈశ్వరమ్మ కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, కష్టకాలంలో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్, సాయి, సత్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనగల మల్లయ్య, వసంతపు రాజు, సిల్వర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## 111 జీఓ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు



రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా భారీ అక్రమ నిర్మాణ కట్టడం చేపట్టారు. 111 జీఓ ను తుంగలో తొక్కుతూ భారీ సెల్లార్ ని త్రవ్వి నిర్మాణాలు చేపడుతున్న అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు అధికారుల తీరు పట్ల తీవ్రంగా విమర్శిస్తున్నారు. 100 గజాలలో ఇల్లు నిర్మించుకునే పేదవారికి పర్మిషన్లు లేవు అంటూ పలుమార్లు నోటీసులు ఇచ్చి వారిని ఇబ్బంది పెట్టే అధికారులు భారీ సెల్లార్ ను త్రవ్వి, 111 జీఓ కు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. రాల్లగూడ రోడ్డు ప్రధాన రహదారి పక్కనే ఉన్న భారీ అక్రమ సెల్లార్ నిర్మాణాన్ని అధికారులు సందర్శించి వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 16

వెల్దండ మండల కేంద్రానికి చెందిన మాడుగుల సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సత్తయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జోగయ్య, కుటుంబ సభ్యులను పరామర్శించి వారి బాధను పంచుకున్నారు. అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి తన వంతు సహాయంగా 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ లింగం, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ సర్పంచ్ గుద్దేటి ప్రభాకర్, వార్డు సభ్యులు శేఖర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంజయ్య, మంగళగిరి సత్యం, మట్ట శ్రీనివాస్ గౌడ్, జంగిలి రవికుమార్, యువ నాయకులు జంగిలి తిరుపతయ్య, టైలర్ వెంకటయ్య, గోరేటి రాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: జిల్లా వైద్యాధికారులు

**-వైద్య సిబ్బందితో జిల్లా వైద్యాధికారుల సమీక్ష**



పాలకుర్తి,సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక)

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారులు డిసిహెచ్ఎస్ డాక్టర్ సంధ్య, డిఎంహెచ్వో వాణిశ్రీ సూచించారు. పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగుల పరిస్థితులు, మందుల లభ్యత, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను అధికారులు సమీక్షించారు. జ్వరాలు, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల అనుమానిత కేసులను వెంటనే గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు తెలిపారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో వైద్య పరీక్షలు, చికిత్స అందించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారులు సూచించారు. సమావేశంలో మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ఉష, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాల వారోత్సవాలు

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక.



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శంషాబాద్ మండల కార్యదర్శి నర్ర గిరి ఆధ్వర్యంలో బుధవారం నాడు అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులర్పించి సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి జెండా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా రాచమల్ల యాదగిరి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రగిరి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సిపిఐ పార్టీలో చురుకుగా పనిచేసి ప్రజల సమస్యల కొరకు రైతుల సమస్యల కొరకు చేసిన పోరాటం ఎనలేనిదని వారి త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది అమరులై త్యాగం చేశారు.అందుకే భారతదేశంలో సిపిఐ త్యాగం పోరాటాల వల్లనే విలీనమైందని ఏ మతోన్మాదికి పార్టీలకు చెప్పుకునే అర్హత లేదన్నారు. ఒక మహిళ అంతటి పోరాటం చేసి త్యాగం తో కూడిన వీర వనిత జోహార్లు అని మహిళలు ఐలమ్మ లాగా అందరూ ప్రజాస్వామ్యం కొరకు ప్రజల రక్షణ కొరకు మహిళల రక్షణ కొరకు ఐలమ్మ లాగా అందరు పోరాడాలని వారి అడుగుజాడ నడవాలని రాచమల్ల యాదగిరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ సిపిఐ పార్టీ మండల నాయకులు గిలకరాజు, శ్రీనివాస్, దండి రవికుమార్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు గండికోట రాజు

**-ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, గండికోట రాజు ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సాయం**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)సెప్టెంబర్ 16

వెల్దండ మండలంలోని తిమ్మినోనిపల్లి గ్రామానికి చెందిన కడవంచి అలివేల అకస్మాత్తుగా మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు, యువ నాయకుడు గండికోట రాజు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఉప్పల వెంకటేష్ పిలుపు మేరకు గండికోట రాజు కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ.3,000, గండికోట రాజు వ్యక్తిగతంగా రూ.2,000 కలిపి మొత్తం రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా గండికోట రాజు మాట్లాడుతూ.. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మృతురాలి కుటుంబానికి తమ వంతు సహాయం అందించడం ద్వారా కొంతమేరకు అండగా నిలిచామని తెలిపారు. భవిష్యత్తులోనూ పేదలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## చెరువుపల్లి గ్రామంలో గణనాథుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

మాడుగులపల్లి//నల్గొండ//సెప్టెంబర్ 16:(తెలంగాణ పత్రిక):-





మాడ్గులపల్లి మండలంలోని చెరువుపల్లి ఎస్సీ కాలనీలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తీగల లచ్చయ్య, నాగమ్మల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమంలో మాడుగులపల్లి ఎస్సై సురేష్ యాదవ్ పాల్గొని కొబ్బరి కాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం వడించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కాలనీ వాసులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పైరు పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం పరిశుభ్రం కోసం ప్రత్యేక ఏర్పాట్లు సర్పంచ్ చిట్ల రామ్




ఓదెల సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక

గ్రామం పరిశుభ్రంగా ఉండాలని గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేసేందుకు ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు గూడెం సర్పంచ్ చిట్ల రామ్ ముదిరాజ్ పేర్కొన్నారు ఓదెల మండలంలోని గూడెం గ్రామం పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజల సహకారంతో ప్రత్యేకమైన ఏర్పాటు చేయడం జరిగిందన పేర్కొన్నారు ఈ సందర్భంగా ప్రతి వాడలో తడి చెత్త పొడి చెత్త మరియు ప్లాస్టిక్ వేసేందుకు మూడు బాక్సను గ్రామాలలో ప్రతి వీధిన ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ ప్రజలు వాటిని సరైన పద్ధతిలో వినియోగించుకొని స్వచ్ఛమైన పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరు సహకరించాలని పేర్కొన్నారు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# హత్య కేసును సేదించిన పోలీసులు

-హత్య చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలింపు



ఆళ్లపల్లి సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలో మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో జల్లేరు వాగు పక్కన గత శుక్రవారం రాత్రి ఓ పూనెం నారాయణ అలియాస్ రామనారాయణ అనే వ్యక్తి పై కత్తితో పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందడంతో హత్య చేసిన వ్యక్తులు దొరకకపోవడంతో పోలీసులు అనుమానితులను విచారణ చేపట్టగా డి.ఎస్.పి వెంకన్న బాబు ఆదేశాల మేరకు సీఐ సత్యనారాయణ స్థానిక ఎస్సై సోమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం హత్య చేయబడ్డ మృతుడు పూనెం నారాయణ గత కొన్ని సంవత్సరాలుగా సుద్దరేవు గ్రామానికి చెందిన కొమరం రామనాథం 59 దగ్గర వారి వ్యవసాయ పనుల నిమిత్తం పనులు చేసుకుంటూ వారి దగ్గర జీవించేవాడు గత కొన్ని రోజులుగా వారి కుటుంబంలో గొడవలు అవుతున్న నేపథ్యంలో మృతుడు మీ కుటుంబాన్ని చంపుతానని బెదిరించడంతో 11 వ తారీకు రాత్రి శుక్రవారం రోజున మృతుడు ఇంటికి వెళ్లి గొడవ చేయడంతో కొమరం రామనాథం రామనారాయణ ను బయటకు పంపించగా అదే రాత్రి 11 గంటల సమయంలో శనికా ఆవేశంతో ఉన్న కొమరం రామనాథం జల్లేరు వాగు వద్ద క్షుద్ర పూజలు చేస్తున్న పూనెం నారాయణ అలియాస్ రామనారాయణతో గొడవపడి కత్తితో చాతి భాగంలో పొడిచానని విచారణలో భాగంగా ఒప్పుకోవడం జరిగిందని ఘటన అనంతరం నిందితుడు మృతదేహాన్ని అక్కడే వదిలి తాను ఉపయోగించిన కత్తిని దక్షిణ దిశగా 20 మీటర్ల దూరంలో పొదలలో వేశానని నిందితుడు చూపించిన ప్రదేశం నుంచి పంచుల సమక్షంలో కత్తిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ కేసులో సంఘటనకు సంబంధించిన ఇతర పరిస్థితులు సాక్షాలు మరియు శాస్త్రీయ ఆధారాలను కూడా దర్యాప్తులో సేకరిస్తున్నామని దర్యాప్తు అనంతరం చట్టపరంగా చర్యలు చేపడతాయని వారన్నారు. హత్య చేసిన నిందితుడిని కొమరం రామనాథం కేసు నమోదు చేసిన సందర్భంగా గురువారం రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఈ నేరానికి సంబంధించినటువంటి సమాచారం ఏమైనా తెలిసి ఉంటే మాకు సహకరించాలని తెలియజేయాలని వారన్నారు. నేరాలు అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమైనదని ఈ కేసు సేదించడంలో టేకులపల్లి సీఐ సత్యనారాయణ ఎస్ఐ సోమేశ్వర్ టేకులపల్లి ఎస్సై పోలీస్ సిబ్బందికి డి.ఎస్.పి వెంకన్న బాబు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

# 22ఏ నిషేధిత జాబితా నుంచి పేదల భూములు, ఇళ్లను తొలగించాలి

-టిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్.

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 16:(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకున్న 22ఏ నిషేధిత జాబితా నుంచి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల భూములు ఇళ్లకు మినహాయింపు కలిగించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పోగులు సైదులు డిమాండ్ చేశారు. పట్టా భూములు, గతంలో సేల్ డీడ్ అయిన ప్లాట్లు, ఇళ్లను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ ప్రజల తరఫున నిలబడి ప్రభుత్వం, స్థానిక సంస్థలు రోడ్లు, విద్యుత్, నీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించిన ప్రాంతాల్లో 20ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న పేదల ఆస్తులను సైతం 22ఏ నిషేధిత



జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా భూమి అనుభవిస్తూ పట్టాదారు భూహక్కుపత్రాలు కలిగివుండి భూములను కూడా 22ఏ చేర్చడం వల్ల పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి వెంటనే వాటిని తొలగించే రిజిస్ట్రేషన్ కి అవకాశం కల్పించాలని కోరారు. గతంలో రిజిస్ట్రేషన్ చట్టం 1908లోని సెక్షన్ 22లో నిషేధిత ఆస్తుల జాబితాలో ప్రైవేట్ ఆస్తులను తప్పుగా పరిమితికి మించి చేయాలని మరియు మొత్తం గా చేర్చడం వల్ల ప్రజలకు ఎదురవుతున్న తీవ్ర అసౌకర్యం మరియు ఇబ్బందులు సెక్షన్ 22ఏ యొక్క పరిధి మరియు శాసన ఉద్దేశం రికార్డుల సమగ్ర సమీక్ష సవరణ మరియు సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కారం చేసి పేద మధ్యతరగతి కుటుంబాలకు అన్యాయం జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు.

# వీర తెలంగాణ రైతన్న సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం







-అమరవీరుల త్యాగాలతో కొత్త చరిత్రను నిర్మిద్దాం.

-మచ్చా వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి .

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16

పాల్వంచ పట్టణంలోని నవ భారత్ బస్తీలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ సిపిఎం పాల్వంచ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ విర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1945 నుండి 1951 వరకు కొనసాగిందని ఈ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టు కార్యకర్తలు సంఘం సభ్యులు అమరులయ్యారన్నారు. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ వంటి మహోన్నతమైన వీరుల త్యాగాలతో నిర్మించబడ్డ తెలంగాణ ప్రాంతం నైజం నవాబులకు వ్యతిరేకంగా ఉద్యమించిన చరిత్రను ఈ సభలో మచ్చ వెంకటేశ్వర్లు వివరించడం జరిగింది. నైజాం నవాబులు రైతాంగానికి వ్యతిరేకంగా ప్రజలందరికీ బానిసలుగా చిత్రీకరించి భూములను బలవంతంగా లాక్కొని బానిసల్లాగా చూస్తున్న ప్రజల్లో చైతన్యాన్ని కలిగించి కమ్యూనిస్టు పోరాటాలను రగిలించి ఉద్యమాన్ని నిర్మించి తెలంగాణ ప్రాంతం నుండి నైజాములను తరిమి కొట్టిన చరిత్ర కమ్యూనిస్టుల దేనని ఆయన అన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పంచి దున్నేవాడికి భూమి దక్కాలని నినాదాన్ని ఇచ్చిన కమ్యూనిస్టుల చరిత్ర స్వర్ణ అక్షరాలతో లిఖించేదగినదని ఆయన అన్నారు. నేటి బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు వారి స్వార్థ ప్రయోజనాలకు చరిత్రను వక్రీకరించి అబద్దాలను వల్లించి వీర తెలంగాణ చరిత్రను హిందువులకు ముస్లింల మధ్యలో జరిగిన ఘర్షణగా చిత్రీకరించి మనుషుల మధ్య తగాదాల సృష్టిస్తున్నారన్నారు. వాటిని గమనించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వాడవాడల విర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలు నిర్వహిస్తున్నామన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రజల సమస్యలపై నడుం బిగించాలని సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్ పట్టణ కార్యదర్శి పోదుల తులసీరామ్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే సత్య పట్టణ కమిటీ సభ్యులు బి కాంతి బి మాధవి శాఖ కార్యదర్శి బి సత్యమ్మ ఇందిర అరుణ లక్ష్మీ కుమారి పద్మ సునీత తదితరులు పాల్గొన్నారు

# నయా జమీందారులకు వ్యతిరేకంగా పోరాటమే ప్రతివక్కరి కర్తవ్యం విజ్జు కృష్ణన్

-నాటి సాయుధ పోరాటం ఆదర్శనీయం రైతు సంఘం జాతీయ కార్యదర్శి విజ్జు కృష్ణన్ జాతీయ నాయకులు జూలకంటి

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 16:(తెలంగాణ పత్రిక):-



భూమికోసం భక్తి కోసం మానవాళి విముక్తి కోసం నాడు జరిగిన తెలంగాణసాయుధ రైతాంగ పోరాటం ఆదర్శనీయమని ఆక్రమంలో నేటి నయా జమీందారులకు వ్యతిరేకంగా పోరాటమే కర్తవ్యం అని అఖిల భారత కిసాన్ సభ జాతీయ కార్యదర్శి విజ్జు కృష్ణన్ పిలుపునిచ్చారు. బుధవారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామం లో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ కార్యక్రమం ఏఐకేఎస్ జాతీయ మహాసభలు జయప్రదం కోసం జరిగినటువంటి ఫండ్ క్యాంపెనింగ్ లో ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజూకృష్ణన్ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పాల్గొన్నారు. మొదటగా గ్రామంలోని అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విజ్జు కృష్ణన్ మాట్లాడుతూ భూమి, భుక్తి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటం సాధారణ మహిళ సహితం జమీందారు గూండాలకు వ్యతిరేకంగా నిలబడి పోరాడే విధంగా తయారు చేసిందని అన్నారు. నిజాం నిరంకుశ పాలనలో వారికి గులాములుగా జమీందార్లు, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లు జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి, విసునూర్ రామచంద్రారెడ్డి లాంటి దుర్మార్గులు ఉన్నారని, వారి ఆగడాలకు వ్యతిరేకంగా తొలి అమరుడు దొడ్డి కొమరయ్య, వీరనారి చిట్యాల ఐలమ్మ, వీరోచితంగా పోరాడారని అన్నారు. సాయుధ పోరాట ఫలితంగా 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని, 4వేల గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేశారని అన్నారు . దేశవ్యాప్తంగా భూసంస్కరణలు, భూదాన ఉద్యమానికి పాలకులు పూలుకోవాల్సిన పరిస్థితిని ఈ పోరాటం కల్పించిందని అన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నయా జమీందారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నదని, చిన్న, సన్నకారు రైతుల నుండి బలవంతపు భూసేకరణకు కోరుకుంటున్నదని, 2013 భూ సేకరణ చట్టాన్ని గాని, 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయకుండా రైతులను భూముల నుండి బేదఖలు చేస్తున్నదని అన్నారు. ఖనిజ సంపదను బడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకుంటున్నదని అన్నారు. నల్లగొండలో జరుగు అఖిల భారత మహాసభ లను జయప్రదం చేయాలని కోరారు. అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి వెంకట్, అఖిలభారత కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, టాప్రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీశ్ చంద్ర, గూడూరు సర్పంచ్ బొగ్గారపు కృష్ణయ్య, ఐద్వా నాయకురాలు వరలక్ష్మి, గోవర్ధన, అరుణ, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామాలయంలో ఘనంగా వరసిద్ధి వినాయకుడి లక్షపత్రి పూజ

-భక్తుల సందడితో కళకళలాడిన శ్రీ రామాలయం



ఆళ్లపల్లి, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)

మర్కోడులోని శ్రీ రామాలయం వద్ద నిర్వహిస్తున్న వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు బుధవారం ఆలయంలో లక్షపత్రి పూజను ఘనంగా నిర్వహించారు. శ్రీ రామాలయం ఉత్సవ కమిటీ, గుడి పూజారి వినయ్ శర్మ, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది. ప్రత్యేక పూజలు, భక్తుల ప్రార్థనలతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

# చిరుమర్తి గ్రామంలో ప్రతి విగ్రహానికి 5116 రూ విరాళం అందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మాడుగులపల్లి//నల్గొండ//సెప్టెంబర్ 16:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండలంలోని చిరుమర్తి గ్రామంలోని ప్రతి గణేష్ విగ్రహానికి 5,116 రూపాయల చొప్పున విరాళంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అందించారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గణేశుని మండపంలో స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలకు భక్తి భావాన్ని, స్నేహ భావాన్ని పెంపొందింస్తుంది అని అన్నారు. గణేష్ ని ఆశీస్సులతో గ్రామంలో సుఖ సంతోషాలతో పైరు పంటల సమృద్ధిగా పండాలని ఆయురారోగ్యాలు గ్రామ ప్రజలంతా ఉండాలని వారు కోరారు.

# లోతుకుంట తండాలో ఘనంగా మూడో రోజు వినాయక పూజలు

-భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు

-తరలివచ్చిన భక్తులు



తెలంగాణ పత్రిక- బొంరాస్‌పేట్ :

మండలంలోని లోతుకుంట తండాలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు మండపం వద్దకు చేరుకుని గణేశుడిని దర్శించుకుని పూజలు చేశారు. వేద మంత్రాలు, భక్తి పాటల మధ్య గణనాథుడికి పూజలు నిర్వహించి, పుష్పాలతో అలంకరించారు. అనంతరం భక్తులు వినాయకుడికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించారు. మూడో రోజు పూజల సందర్భంగా తండాలో భక్తి వాతావరణం నెలకొంది. చిన్నారులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాలు ప్రారంభమైన నాటి నుంచి ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ గణనాథుడిని కొలుస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## నేషనల్ యూత్ క్లబ్ గణేష్ మండపాన్ని సందర్శించిన సీఐ నరేష్ ఎస్సై ప్రభాకర్



కామారెడ్డి ,సెప్టెంబర్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో నేషనల్ యూత్ క్లబ్ గణేష్ మండపాన్ని సందర్శించిన సీఐ నరేష్ మండప యజమానులకు పలు సూచనలు తెలియజేశారు. అనంతరం సీఐ ను ఎస్సై ను మండప నాయకులు సన్మానించినరు. ఈ కార్యక్రమంలో నేషనల్ యూత్ క్లబ్ ఉపాధ్యక్షులు తీగల తిరుమల్ గౌడ్, కార్యదర్శి కుంచాల శివరాం, క్యాషియర్ పన్యాల బాల్రెడ్డి, శరత్ పంతులు, పున్న లక్ష్మణ్, అంకత్ నరసింహులు, శ్యాంసుందర్ గౌడపాల్గొన్నారు.

## మృతి చెందిన ఇద్దరి నేత్రాలు దానం

ఓదెల సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక



బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన ఇద్దరి నేత్రాలను సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం చేశారు స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామానికి నాగవెల్లి ఈశ్వరమ్మ మరియు ఓదెల గ్రామానికి చెందిన తాటికొండ లక్ష్మయ్య అనారోగ్యంతో ఇద్దరు మృతి చెందడంతో మృతుల కుటుంబ సభ్యులకు సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు నేత్రదానంపై అవగాహన కల్పించడంతో ఇద్దరి నేత్రాలను దానం చేశారు ఎల్విపి హై బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో నాలుగు కార్నియల్ సేకరించి హైదరాబాద్ హై బ్యాంకుకు పంపించారు దుఃఖంలో కూడా మృతుల నేత్రాలను దానం చేయడానికి వచ్చిన కుటుంబ సభ్యులను సదా ఆశ ఫౌండేషన్ సభ్యులు అభినందించారు.

## పింఛన్ లబ్ధిదారులు వివరాల పరిశీలన

ముధోల్:16సెప్టెంబర్ (తెలంగాణ పత్రిక)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేయూత పింఛన్ లబ్ధిదారులు వివరాలు అందించాలని సూపర్డెంట్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో లవ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని విటోలి గ్రామంలో నూతన పింఛన్ల ప్రక్రియ ప్రారంభమైంది. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు వెళ్లి వివరాలను తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్ అందేల చూస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాలేవార్ రుచిత-దిగంబర్, ఉప సర్పంచ్ శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే హెచ్ఐవి నివారణ సాధ్యం

కామారెడ్డి, సెప్టెంబర్ 16,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



అవగాహనతోనే హెచ్ఐవి నివారణ సాధ్యమవుతుందని తెలంగాణ ఎయిడ్స్ నివారణ సంస్థ బృందం ప్రతినిధులు డాక్టర్ తిరుమల్ రావు, కే రమేష్ తెలిపారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేం ద్రంలో బుధవారం వై.ఆ ర్.జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ చేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు. గ్రామపంచాయతీ, దోమకొండ ప్రభుత్వ ఆసుపత్రి, మహిళా గ్రామ సంఘాలను వారు సందర్శించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో హెచ్ఐవి, సుఖ వ్యాధుల ప్రచార నిమిత్తం గోడలపై వేయించిన రాతలను పరిశీలించారు. గ్రామపంచాయతీ సహకారం పై పాలక వర్గాన్ని అభినందించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో హెచ్ఐవిపై అవగాహన పెరగాలని కోరారు. అవగాహనతో పాటు నివారణ జాగ్రత్తలతోనే హెచ్ఐవి ని అరికట్టడం జరుగుతుందని తెలిపారు. వివిధ రకాల కేటగిరీ ప్రజలతో మాట్లాడారు. హెచ్ఐవి నివారణలో అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కోరారు. లింకు వర్కర్ స్కీం ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, గ్రామ ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వై ఆర్ జి కేర్ ఉమ్మడి జిల్లా డిఆర్పి సుధాకర్, గ్రామ కార్యదర్శి యాదగిరి, వార్డు సభ్యులు పాలకుర్తి శేఖర్, అమర్నాథ్, చింతల స్వామి, రెడ్ క్రాస్ మండల అధ్యక్షుడు రవికుమార్, నాయకులు నాగారపు ఎల్లయ్య, శ్యాం కుమార్, గంగా రాములు, రాజయ్య, ఏఎన్ ఎం సువర్ణ, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలతో పోరాటలను అడ్డుకోలేరు







-నిర్భందాన్ని వ్యతిరేకిస్తూ సీఐటీయూ సామూహిక దీక్షలు.
-సమరశీలపోరాటలకు సందంకండి.
-పోరాటాలకు అండగావుంటాం.
-ధీక్షలకు సిపిఎం బి ఆర్ఎస్ సహా ప్రజాసంఘాల మద్ధతు.
-సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16

బుధవారం సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్ లో కార్మిక ప్రజా పోరాటాలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి అధ్యక్షులు జరిగిన సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ప్రారంభించి మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కార్మిక వర్గానికి అనేక హమీలు ఇచ్చి అమలు చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు గడిచినప్పటికీ, కార్మిక వర్గానికి ఇచ్చిన హమీలలోఒక్కహామ్మీకూడ చేయలేదన్నారు. కార్మికులకుఇచ్చినహామ్మీల అమలు పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నది విమర్శించారు. కార్మిక వర్గం తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన – పోరాటాలు చేస్తుంటే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు వివిధ జిల్లాల్లో తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు. అర్ధరాత్రి పూట మహిళాకార్మికులఇండ్లకు వెళ్ళి దౌర్జన్యపూరితంగా వ్యహరిస్తున్నారని పెర్కొన్నారు. మహిళాకార్మికులంటే ప్రభుత్వానికి చులకన భావంవుందన్నారు. నిర్బంధం ఇదే రూపంలో కొనసాగిస్తే ప్రతిఘటన కూడా తీవ్రస్థాయిలో ఉంటుందని హెచ్చరించారు భవిష్యత్తులో మరిన్ని సమరసిల పోరాటాలకు కార్మిక వర్గం సమయతమవుతుందని పేర్కొన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం కార్మికుల వేతనాలు పెంచాలని స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని రాష్ట్రంలోని ప్రతి కార్మికుడికి పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు సమస్యల పరిష్కారం కోసం సిఐటియు తోటి రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోతే గత పాలకులకు పట్టిన పరిస్థితి ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో కనీసం ధర్నా చేసుకునేందుకు కూడా అనుమతిని నిరాకరిస్తున్నారు. ఇది కార్మికుల హక్కులను అప్రాజాస్వామికంగా నిరాకరించటమేనని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదనిఅన్నారు. కార్మిక పోరాటాలకు సిపిఎం అండగా ఉంటుందని తెలిపారు . 2026 సెప్టెంబర్ 8,9తేదీల్లో జరిగిన అంగన్వాడీ,ఆశా రెండు సంఘాల "ఛలో హైదరాబాద్" పిలుపులను భగ్నం చేయడానికి కాంగ్రెస్ సర్కార్ పడరాని పాట్లు పడింది. వివిధ జిల్లాల్లో నాయకులను ఇండ్ల వద్దే ముందు రోజు రాత్రే అరెస్టులు చేశారు. సిఐటియు రాష్ట్ర నాయకులను సైతం తెల్లవారిఝాము నుండే వేటాడారు. వందలాది మంది పోలీసులు తమ బలగాలతో వచ్చి అక్రమ ముందస్తు అరెస్ట్ లకు పాల్పడుతున్నారు. పోలీసుల చర్యల మూలంగా ప్రజాస్వామ్యంలో చట్టబద్ధంగా పనిచేస్తున్న సిఐటియు నాయకులను సంఘ వ్యతిరేక శక్తులుగా చిత్రీకరించడమే. అన్నారు.నిర్భందాన్నిఅరెస్టులను ఖండించారు. కార్మిక హక్కులపై కాంగ్రెస్ దాడి చేస్తుందని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పేర్కొన్నారు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలకు కొత్తగూడెంలో సంఘీభావం తెలిపి రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయలేదు. మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి పథకం మినహా ఏ ఒక్క గ్యారంటీని అమలు చేయలేదు. ఆశా వర్కర్స్ రూ.18,000/-ల ఫిక్స్ వేతనం, పిఎఫ్ సౌకర్యం అమలు,గ్రామ పంచాయితీ, మున్సిపల్, ఆర్టీసీ విద్యుత్, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్, బిల్డింగ్, హమాలీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు డిమాండ్ చేశారు. సమస్యలపరిష్కారంకోసం ఆందోళన- పోరాటాలు చేస్తున్నకార్మికులతోబాధ్యత కల్గిన రాష్ట్ర ప్రభుత్వం చర్చలుజరిపికార్మిక సమస్యలను పరిష్కరించాలని,రైతుసంఘం,జిల్లాకార్యదర్శి అన్నవరపు సత్యనారయణ,వ్యవసాయ కార్మికసంఘంజిల్లా అద్యక్షులు అన్నవరపుకనకయ్య ఐ ఎఫ్ టు యు నాయకులు సంజీవ్,ఐద్వానాయకు లక్ష్మి డివైఎఫ్ఐ నాయకులు బాలరాజు,హరికృకష్ణ ఎస్ఎఫ్ఐ నాయకులు నాగకృష్ణ, టిఆర్ఎస్ నాయకులు సురేష్,డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించకుండా ఆందోళనా-పోరాటాలు నిర్వహిస్తున్న కార్మికులను అణచివేస్తూ తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించటాన్నిఖండించారు. సామూహిక దీక్ష ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా జిల్లా కోశాధికారి జి పద్మ జిల్లా ఆఫీస్ బేరర్లు పిట్టల అర్జున్ దొడ్డ రవికుమార్ ఈసం వెంకటమ్మ భూక్య రమేష్ గద్దల శ్రీను సత్య రాజేష్ ధనలక్ష్మి సిపిఎం నాయకులు మం.బి.నర్సారెడ్డి పాల్గొన్నారు దీక్షలో వందలాది మంది కార్మికులు కూర్చున్నారు కూర్చున్నారు.ూా

# ఆపదలో ఉన్న అప్పలయ చెరువు సర్పంచి కుటుంబానికి అండ

-మానవత్వం చాటుకున్న నంగునూరు మండల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు
-రూ.2.50 లక్షల ఆర్థిక సాయం అందజేత
-బ్రెయిన్ స్టోక్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అప్పలాయచెరువు సర్పంచ్ పెద్దమ్మల సత్యం



?నంగునూరు, సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక):

అనారోగ్యంతో బాధపడుతున్న సర్పంచి కుటుంబానికి సిద్దిపేట జిల్లా నంగునూరు మండల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. నంగునూరు మండలం అప్పలాయచెరువు గ్రామ సర్పంచి పెద్దమ్మల సత్యం ఇటీవల తీవ్ర బ్రెయిన్ స్ట్రోక్కు గురయ్యారు. దీంతో ఆయనను చికిత్స నిమిత్తం హైదరాబాద్లోని యశోద హాస్పిటల్లో చేర్పించారు. ఇరవై రోజులుగా అక్కడ చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు సత్యం కుటుంబానికి భారం కావడంతో విషయం తెలుసుకున్న నంగునూరు మండల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు స్పందించారు. ?సత్యం కుటుంబానికి ఆర్థికంగా చేయూత అందించేందుకు మండలానికి చెందిన పలు గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు చొరవ తీసుకుని సుమారు రూ. 2.50 లక్షల నిధులను సేకరించారు. బీఆర్ఎస్ సర్పంచుల ఫోరం నంగునూరు మండల అధ్యక్షుడు రేకులపల్లి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు బుధవారం హైదరాబాద్లోని ఆసుపత్రికి వెళ్లారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అప్పలాయ చెరువు సర్పంచి సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రూ. 2.50 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. సత్యం త్వరగా కోలుకుని తిరిగి పూర్తి ఆరోగ్యంతో తమ ముందుకు రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించింది సిపిఐ నే





-హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశం లో విలీనం చేయడంలో సిపిఐదే కీలక పాత్ర
-సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో వేలాది మందిని బలి ఇచ్చి పోరాటం సలిపిన ఘనత సిపిఐదే అని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి తెలిపారు. నేడు తొర్రూర్ మండలంలోని వెంకటాపురం లోని మొగుళ్ల మల్లయ్య, హరిపిరాలలో వల్లప్ కొమురెల్లి, తొర్రూరు పట్టణంలో మన్నూరు వెంకటయ్య, అమ్మపురంలో తమ్మెర వెంకట్ రామ్ నరసయ్య, పబ్బోస్ వీరభద్రయ్య, గూడేల్లి ఎల్లయ్య, జలగం సోమయ్య,తంగిరాల ప్రసాదరావు, గాదరబోయిన కొమురయ్య, బొల్లం వెంకయ్య పంజాల రామస్వామి,కొత్తూరు నరసయ్య, డొంక రాములు మూడు రాంరెడ్డి, గుంటుక ఐలయ్య, కొలిపాక సోమన్న వారి స్తూపాలకు పూలమాల వేసి మరియు వారి యొక్క కుటుంబాలను సన్మానించుకోవడం జరిగింది. అనంతరం బి విజయ సారథి మాట్లాడుతూ 4000 మందిని బలి ఇచ్చి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించిన నిజమైన వారసులు సిపిఐ శ్రేణులే అన్నారు తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశంలో చేర్చాలని డిమాండ్ చేశారు బిజెపి తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందువుల ముస్లింల గొడవలెక్క సృష్టిస్తుందన్నారు తెలంగాణ సాయుధ పోరాటానికి బిజెపికి సంబంధం లేదు అన్నారు ఈ తొర్రూరు ప్రాంతంలో వందలాదిమంది ఉద్యమంలో పాల్గొని మరణించారని తెలిపారు కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమా బిక్షపతి, సిపిఐ తొర్రూర్ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శిలు గణపురం లక్ష్మణ్,పేరబోయిన కిరణ్ కుమార్ శాఖ కార్యదర్శి బూరుగు యాదగిరి, వల్లపు వెంకన్న,పట్టణ కార్యదర్శి ముద్దరబోయిన వెంకన్న, నాయకులు వార్డు సభ్యులు యాకయ్య, కోటగిరి యాకాంతం, కృష్ణ, బొల్లు శీను, మంగళ పెల్లి బిక్షపతి, కిషన్, పంజాల పాపయ్య, నక్కిరెడ్డి సమ్మిరెడ్డి, యాకయ్య, వెంకన్న, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

# రెండు అంతస్తుల భవనం నుంచి పడి పెయింటింగ్ కార్మికుడు మృతి

-1/70 చట్టానికి విరుద్ధంగా నిర్మాణాలు జరిగాయంటూ ఆరోపణలు

-మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):





భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ కాలనీలో విషాద ఘటన చోటుచేసుకుంది. రెండు అంతస్తుల భవనంలో పెయింటింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడిన ఓ పెయింటింగ్ కార్మికుడు తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు సమాచారం. విద్యానగర్ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అనుమతులు, భద్రతా ప్రమాణాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి నెలకొన్నందున, మృతుడి కుటుంబానికి రూ. 20 లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై టీఆర్ఎస్ పార్టీ ఆదివాసీ రాష్ట్ర నాయకులు కోరం వెంకటేశ్వర్లు (గణేష్ అన్న) స్పందిస్తూ, కార్మికుల భద్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి న్యాయం జరిగే వరకు సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మెదక్ జిల్లా లేబర్ సెల్ కన్వీనర్‌గా నాయికోటి శ్యామయ్య

-"శ్యామయ్యను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన టేక్మాల్ మండల బీజేపీ నాయకులులి

టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16



టేక్మాల్: మెదక్ జిల్లా లేబర్ సెల్ కన్వీనర్‌గా టేక్మాల్ మండలం కాద్లూర్ గ్రామానికి చెందిన నాయికోటి శ్యామయ్య నియమితులైన సందర్భంగా టేక్మాల్ మండల బీజేపీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన శ్యామయ్యకు నాయకులు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల బీజేపీ నాయకులు మాట్లాడుతూ, శ్యామయ్యకు లభించిన బాధ్యత పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతకు గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు. జిల్లా లేబర్ సెల్ కన్వీనర్‌గా కార్మికుల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్మిక వర్గానికి పార్టీ విధానాలను చేరువ చేయడంతో పాటు, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా పనిచేయాలని సూచించారు. అలాగే టేక్మాల్ మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని కోరారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తల సహకారంతో సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నాయికోటి శ్యామయ్యను సన్మానించిన కార్యక్రమంలో టేక్మాల్ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో శ్యామయ్య విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధిరాములు, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు, వడ్డె రాములు, గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు మోహన్, బీజేవైఎం మాజీ కార్యదర్శి మదన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సేనాపతి, ఉపాధ్యక్షులు నాగరాజు, వినోద్, బూత్ అధ్యక్షులు నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

-సర్పంచులు నాయిని ప్రవీణ్ కుమార్. బండారు నాగభూషణం

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 16:



ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం కావాలని, అందులో చదివే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు సర్పంచులు ఆకాంక్షించారు. ఈ మేరకు మండల పరిధిలోని రెండు గ్రామాల్లో విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్, షూస్, బెల్టుల పంపిణీ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. చిన్నశంకరంపేట మండలం చందంపేట ప్రాథమిక పాఠశాలలో 110 మంది విద్యార్థులకు బెల్టులు, షూస్‌ను సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ హెచ్ఎం శివప్రసాద్, ఉప సర్పంచ్ నర్సింలు, ఎస్ఎంసీ ఛైర్మన్ గౌతమి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మరోవైపు, వీరారా గజగట్లపల్లి పాఠశాలలో 75 మంది విద్యార్థులకు యూనిఫామ్స్, షూస్, బెల్టులను గ్రామ సర్పంచ్ బండారు నాగభూషణం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రభుత్వం అందించే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాలయ్య, గ్రామ ఉపసర్పంచ్ బర్మల రాజు, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ తుమ్మల రాణి, గ్రామపంచాయతీ సెక్రటరీ సంతోష్, ఉపాధ్యాయులు రమేష్,కవిత తదితరులు పాల్గొన్నారు.

# రేగళ్ల తండా ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ







-పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై అసంతృప్తి.

-మెనూ అమలులో నిర్లక్ష్యంపై వార్డెన్‌కు షోకాజ్ నోటీసు.

-వసతి గృహంలో సౌకర్యాలు, ఆహార పదార్థాల నాణ్యతపై పరిశీలన.

-పనిచేయని ఆర్వో ప్లాంట్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలి.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16

లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల తండాలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ అపరిశుభ్రతతో పాటు చెత్త ఉండటాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించా లని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని ఎన్‌సీసీ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎన్‌సీసీలో ఉన్న విద్యార్థుల సంఖ్య, గత సంవత్సరం ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను ఉపాధ్యాయులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. తదుపరి బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందుతున్న వసతి, తాగునీరు, పారిశుద్ధ్యం, భోజనం తదితర సౌకర్యాలను పరిశీలించారు. కిచెన్ షెడ్, స్టోర్ రూమ్‌లను తనిఖీ చేసి నిల్వ ఉంచిన సరుకులు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కిచెన్‌లోని ఆర్వో వాటర్ ప్లాంట్ పనిచేయకపోవడాన్ని గమనించిన కలెక్టర్, అందుకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అవసరమైన మరమ్మ తులు చేపట్టి ఆర్వో ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న సౌకర్యాలు, భోజనం, తాగునీరు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన, పౌష్టికాహా రం అందేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశిం చారు. బుధవారం మెనూలో చికెన్ అందించాల్సి ఉన్నప్పటికీ విద్యార్థులకు వడ్డించిన భోజనంలో చికెన్ లేకపోవడాన్ని కలెక్టర్ గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం ఆహారం అందించడంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేస్తూ, సంబంధిత వార్డెన్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశిం చారు. విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం విషయంలో అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు . ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో సుచిత్ర, ఉపాధ్యాయులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాన్సువాడచైతన్య పాఠశాలలో అనుమతులు లేనందున తరగతులు నిలిపివేత



కామారెడ్డి, సెప్టెంబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో8,9,10 తరగతులకు విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతులు లేనందున జిల్లా విద్యాశాఖాధికారి మల్లికార్జున్ ఆదేశాల మేరకు బుధవారం ఎంఈవో కార్యాలయ సిబ్బంది విద్యార్థులను తక్షణమే ఇంటికి పంపించడం జరిగింది. ఇకపై తరగతులను నిర్వహించరాదని ఆదేశించడమైనది. మరిన్ని కనుగొనండి సినిమా వార్తలు ఈ-పేపర్ యాక్సెస్ దక్షిణాసియా నెట్‌వర్క్‌లో చేరండిచీజిల్లా వార్తలు భాషా కోర్సులు నేర్చుకోండి అనుమతి లేని తరగతులలో తమ పిల్లలను చదివించవద్దని తల్లిదండ్రులకు కూడా తెలియజేయవలే నని మ్యాజమాన్యానికి సూచించారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించినచో, పాఠశాల యాజమాన్యంపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడునని ఎంఈఓ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# వృద్ధులను వేధిస్తే చర్యలు తప్పవు



ఇల్లంతకుంట సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక

తల్లిదండ్రుల నుంచి ఆస్తి తీసుకొని వారిని పట్టించుకోకుండా వేధించే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని సీనియర్ సిటిజన్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా వృద్ధ తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతుంటే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.ముస్కానిపేట గ్రామానికి చెందిన వృద్ధ దంపతులను వారి పిల్లలు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు అందడంతో వెంటనే స్పందించామని తెలిపారు. వారి పిల్లలను ఆర్డీవో కార్యాలయానికి పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు.తల్లిదండ్రుల భూమిని తిరిగి వారి పేరిట మార్పిడి చేస్తానని ఆర్డీవో తెలిపారని, . వృద్ధుల సంక్షేమం కోసం తమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

# ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

-ఒకరు మృతి, నలుగురికి గాయాలు

కామారెడ్డి ,సెప్టెంబర్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం కామారెడ్డి--సిరిసిల్ల ప్రధాన రహదారిపై పాల్వంచ శివారులో చోటుచేసుకుంది. క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. స్థానికుల వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటకు చెందిన నకిర్తి రాజు కుటుంబ సభ్యులు, మరో మహిళతో కలిసి మాచారెడ్డి మండలం చుక్కాపూర్‌కు వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో పాల్వంచ శివారులోకి చేరుకోగానే కామారెడ్డి నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వారి ఆటోను ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు క్షతగాత్రులను కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజు భార్య చిత్ర మృతి చెందినట్లు తెలిపారు. గాయపడిన వారిలో నకిర్తి రాజు (35), జై సాత్విక్ (9), హర్షిణి (6), శంకరమ్మ (50) ఉన్నారు. మృతురాలు చిత్ర ఆశా వర్కర్‌గా పనిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాచారెడ్డి ఎస్సై విజయ్ కొండా తెలిపారు.

# పాపన్నపేట1104 విద్యుత్ యూనియన్ సబ్ డివిజన్ అధ్యక్షులుగా ఎండీ.సమీర్

పాపన్నపేట,సెప్టెంబర్ 16:(తెలంగాణ పత్రిక)



పాపన్నపేట విద్యుత్ సబ్ డివిజన్ 1104 యూనియన్ ఎన్నికలు బుధవారం రోజు పాపన్నపేట మంజీరా గార్డెన్స్ లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి మెదక్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శుల సమక్షంలో నిర్వహించారు. పాపన్నపేట సబ్ డివిజన్ అధ్యక్షులుగా ఎండీ.సమీర్ (ఏఎల్ఎం,పాపన్నపేట), ఉపాధ్యక్షులుగా పి.రవీందర్(ఆర్టిజన్, పాపన్నపేట),కార్యదర్శిగా ఆర్.పనిందర్,ఏఎల్ఎం, పెద్దశంకరంపేట), అదనపు కార్యదర్శిగా కే.మోహన్, ఆర్టిజన్,టేక్మాల్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలో మెదక్ సర్కిల్ నాయకులు న్యాత ప్రసాద్, విట్టల్, కామారం శ్రీనివాస్,టేక్మాల్ సంగయ్య, డి.శివరాం నాయక్,రవీందర్ గౌడ్,గంట సుదీర్, ప్రశాంత్,ఎండీ.యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి ముందే రూట్మ్యాప్ను క్లియర్ చేసుకోవాలి

-గణేష్ నిమజ్జనానికి ముందే నిమజ్జన రూటులో ఉన్న లోపాలను పూర్తి చేయాలి
-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి, సెప్టెంబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గణేష్ నిమజ్జనానికి ముందే నిమజ్జన రూటులో ఉన్న లోపాలను పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కామారెడ్డి పట్టణంలో గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి పరిశీలించారు. ముందుగా రైల్వే స్టేషన్ ఎదురుగా పోలీసులు నెలకొల్పిన ట్రాఫిక్ గణపతిని దర్శించుకున్న తర్వాత అధికారులు, మున్సిపల్ ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి, గణేష్ ఉత్సవ సమితుల ప్రతినిధులతో కలిసి ప్రత్యేక బస్సులో నిమజ్జన రూట్ను పరిశీలించారు. ఓల్డ్ బస్టాండ్, ఇందిరాగాంధీ చౌరస్తా నుంచి బాంబే క్లాత్, పాన్ చౌరస్తా, బడా మసీద్, రైల్వే ఫ్లైఓవర్, నిజాంసాగర్ చౌరస్తా, న్యూ బస్టాండ్ మీదుగా ముగింపు ప్రదేశమైన టేక్రియాల్ చెరువు, దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి వరకు రూట్ను స్వయంగా తిరిగి చూశారు. నిమజ్జన మార్గంలో ట్రాఫిక్, రహదారుల పరిస్థితి, విద్యుత్ లైన్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, తాగునీరు, బారికేడ్లు తదితర అంశాలను పరిశీలించి లోపాలను నిమజ్జనానికి ముందే పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జన వేళ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. నిమజ్జన ప్రదేశాల్లో గజ ఈతగాళ్లు, రెస్క్యూ బృందాలు, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

## జపాన్ విద్యా విధానంపై కలెక్టర్కు వివరించిన ఉపాధ్యాయులు



కామారెడ్డి ,సెప్టెంబర్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జపాన్లో నిర్వహించిన టీచర్ ఎక్స్పోజర్ విజిట్--2026లో పాల్గొని తిరిగి వచ్చిన కామారెడ్డి జిల్లా చిన్నమల్లారెడ్డి ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లమారి ప్రవీణ్ కుమార్, కొండాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఇందిర బుధవారం జిల్లా కలెక్టర్ను కలిసి జపాన్లో ప్రత్యక్షంగా పరిశీలించిన విద్యా విధానం, బోధనా పద్ధతులు, పాఠశాలల నిర్వహణ తీరును వివరించారు. ఈ సందర్భంగా వారు జపాన్లోని పాఠశాలలను సందర్శించి పరిశీలించిన విద్యార్థి కేంద్రీకృత బోధన, క్రమశిక్షణ, నైతిక విలువలు, సమయపాలన, పరిశుభ్రత, స్వయం బాధ్యత, సహకార భావన, ప్రయోగాత్మక విద్య తదితర అంశాలను కలెక్టర్కు వివరించారు. విద్యతో పాటు విద్యార్థుల్లో బాధ్యతాయుత ప్రవర్తన, స్వీయ నియంత్రణ, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు జపాన్ పాఠశాలల్లో అనుసరిస్తున్న విధానాలు తమను ఆకట్టుకున్నాయని తెలిపారు. అలాగే జపాన్ విద్యా విధానంలోని తమకు ఉపయోగకరంగా అనిపించిన అంశాలను తెలంగాణ పాఠశాలల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అమలు చేసేందుకు ఉపాధ్యాయులతో పంచుకుంటామని చెప్పారు. ఎక్స్పోజర్ విజిట్ ద్వారా పొందిన అనుభవాలు, కొత్త బోధనా పద్ధతులు విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జపాన్ ఎక్స్పోజర్ విజిట్లో పాల్గొన్నందుకు జేసీఈ డైరెక్టర్ అందించిన ధ్రువీకరణ పత్రాలను జిల్లా కలెక్టర్కు చూపించి తమ అనుభవాలను వివరించారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించాలి

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్,16, తెలంగాణ పత్రిక.





గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో వైభవంగా నిర్వహించుకోవాలని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సిరిసిల్ల సబ్-డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు, పీస్ కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులతో సిరిసిల్ల పట్టణంలోని లహరి బ్రాంకేట్ హాల్లో సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి, ఆర్డీవో శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ.. పోలీసుల సూచనలు, సలహాలను పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు.ఉత్సవ నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సిరిసిల్ల మానేరు తీరంలో ఏర్పాటు చేయనున్న నిమజ్జన ప్రదేశంతో పాటుగా మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన నిమార్జనం ప్రదేశాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆయా శాఖల సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. నిమజ్జనం రోజున మండపాల నుంచి నేరుగా నిర్దేశించిన నిమజ్జన ప్రదేశానికి వెళ్లి, నిర్దేశించిన సమయానికి నిమార్జనం చేయాలన్నారు. గణేష్ మండపాల వద్ద, నిమార్జనం సమయంలో డి.జే లకు అనుమతి లేదని స్పష్టం చేశారు.అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఉత్సవాలను ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని సిరిసిల్ల ఆర్డీవో శ్రీధర్ బాబు తెలిపారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అవసరమైన క్రేన్లు, జేసీబీలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయం వంటి అన్ని ఏర్పాట్లు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తెలిపారు.వినాయక మండపాలు, అలాగే నిమజ్జనం రోజున విగ్రహాలు తరలించే మార్గాల్లో విద్యుత్ తీగలను అవసరమైన మేరకు ఎత్తు పెంచి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మండపాల వద్ద తాత్కాలిక విద్యుత్ తీగలు కాకుండా నాణ్యమైన తీగలు ఏర్పటు చేసుకోవాలన్నారు. విద్యుత్ కి సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిమజ్జన ప్రదేశాల్లో 24 గంటలూ అంబులెన్సులు, అవసరమైన మందులు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచడంతో పాటు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వైద్య అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో సి.ఐ లు శ్రీనివాస్,నాగేశ్వరరావు, వెంకటేష్, ఫైర్ , వైద్య , విద్యుత్ శాఖ అధికారులు, ఎస్.ఐ లు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొరను కాపాడుకుందాం, భూమిని రక్షించుదాం

-ఆడెపు రాజేంద్రప్రసాద్ మేనేజింగ్ ట్రస్ట్ భారతి చారిటబుల్ ట్రస్ట్

కామారెడ్డి ,సెప్టెంబర్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఓజోన్ అంటే ఏమిటి భూమికి వేల కిలోమీటర్ల ఎత్తులోని వాతావరణంలో ఉండే ఓజోన్ పొర సూర్యుడి నుంచి వచ్చే హానికరమైన అతినీల లోహిత కిరణాలను ఘననీయంగా గ్రహించి భూమికి సహజ రక్షణ కవచంగా చెప్పవచ్చు.ఓజోన్ పొర దెబ్బతింటే? ఓజోన్ పొర పల్చ పడడం వల్ల హానికరమైన యు వి కిరణాలను ఎక్కువగా భూమిని చేరే అవకాశం ఉంది, దీనివల్ల చర్మ సంబంధ వ్యాధులు, దురద,చర్మ క్యాన్సర్ ఇతరత్రా జబ్బులతో పాటు కళ్ళకు కలగవచ్చు. రోగ నిరోధక వ్యవస్థపై ప్రభావం పడవచ్చు. పంటలు, అడవులు మరియు జలచర జీవులపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడవచ్చు. ఓజోన్ పొర ఎందుకు దెబ్బ తింటుంది? ఫ్రిజ్లు, ఎయిర్ కండిషనర్లు, ఏరోసోల్ ఉత్పత్తులు తదితరాల్లో విస్తృతంగా ఉపయోగించిన జఖీజలు (క్లోరో ఫ్లోరో కార్బన్ లు) వంటి రసాయనాలు పై వాతావరణానికి చేరి ఓజోన్ ను ఇచ్చిన రసాయన చర్యలకు కారణమయ్యాయి. శాస్త్రీయ పరిశోధనలు సమస్యను గుర్తించాయి. ప్రపంచ దేశాల ఐక్య కృషి పరిష్కారానికి మార్గం చూపింది. మాంట్రియల్ ప్రోటోకాల్" ప్రపంచానికి ఒక మంచి ఉదాహరణ. 1987 లో ప్రపంచ దేశాలు మాంట్రియల్ ప్రోటోకాల్ ద్వారా ఓజోన్ పొరను దెబ్బ తీసే రసాయనాల



వినియోగాన్ని దశలవారీగా తగ్గించేందుకు అంగీకరించాయి. ఇది ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తుంది. శాస్త్రాన్ని నమ్మి బిదేశాలు కలిసి పని చేస్తే ప్రపంచ "పర్యావరణ సమస్యలను పరిష్కరించవచ్చు" ఇక మన వంతుగా చేయవలసిన కార్యక్రమాలు విరివిగా చెట్లను నాటడం, నీటిని సక్రమంగా వినించడం, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం మన వంతుగా విద్యుత్తును పొదుపుగా వినియోగిస్తూ మన కుటుంబంలో , సమాజంలో అవగాహన కల్పిస్తాం. శీతలీకరణ పరికరాలను సక్రమంగా నిర్వహించండి. పర్యావరణ పరిరక్షణ ఒక్కరి బాధ్యత కాదు-మనందరి బాధ్యత. పర్యావరణ పరిరక్షణకు శాస్త్రీయ దృక్పథం అవసరం. శాస్త్రీయ దృక్పథానికి ప్రశ్నించడం, పరిశీలించడం, ఆధారాలను నమ్మడం అవసరం మన నినాదం ఓజోన్ పొరను కాపాడుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం భవిష్యత్తును రక్షిద్దాం.

## కామారెడ్డి జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికతో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,సెప్టెంబర్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి కలెక్టరేట్లో జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కమిటీ సమావేశం కామారెడ్డి కలెక్టరేట్లో బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన, వివిధ మండలాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, టైడ్ మరియు అన్టైడ్ గ్రాంట్ల వినియోగంపై సమగ్రంగా చర్చించారు. టైడ్ గ్రాంట్ల ద్వారా ప్రధానంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వాటర్ వర్క్స్కు సంబంధించిన పనులను చేపట్టే విధంగా ప్రణాళికలు రూపొందించారు. అన్టైడ్ గ్రాంట్లను స్థానిక అవసరాలకు అనుగుణంగా శాశ్వత నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పన వంటి



పనులకు వినియోగించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. జిల్లాలో అత్యవసర సదుపాయాలు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ జిల్లా పరిషత్, విద్య, వైద్య , ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, అంగన్వాడీ, పశుసంవర్ధక శాఖ, ఇంజనీరింగ్ శాఖ, జిల్లా పంచాయతీ శాఖ తదితర విభాగాలకు అవసరమైన నిధుల కేటాయింపుపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కేటాయించిన నిధులను నిర్దేశిత ప్రయోజనాల కోసం సమర్థవంతంగా వినియోగిస్తూ, ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరే అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రణాళికలో చేర్చిన అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అమలు చేయాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ వో. చందర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్. వై. గిరి, డీపీఓ మురళి, డీఈఓ మల్లికార్జున్, వైద్యశాఖ అధికారి వెంకట్, డీడబ్ల్యూఓ ప్రసన్న, పంచాయతీరాజ్ శాఖ అధికారి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహేశ్కుమార్గౌడ్కు శుభాకాంక్షలు

-హైదరాబాద్లో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్రెడ్డి

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి

పున్నం సారయ్య :

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడిగా మహేశ్కుమార్గౌడ్ రెండేళ్ల పదవీకాలాన్ని పూర్తిచేసుకున్న సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్రెడ్డి ఆయనను హైదరాబాద్లోని నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల కాలంలో పార్టీ సంస్థాగత బలోపేతానికి, కార్యకర్తలకు అండగా నిలవడంతో పాటు కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడంలో మహేశ్కుమార్గౌడ్ చేసిన కృషిని వారు అభినందించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే దిశగా చేపట్టిన కార్యక్రమాలపై వారు ప్రస్తావించారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. పార్టీ, ప్రభుత్వ సమన్వయంతో ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో



కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలతో కలిసి ప్రజాసేవలో ముందుకు సాగుతామని అన్నారు. పార్టీ బలోపేతానికి మహేశ్కుమార్ గౌడ్ నిరంతరం కృషి చేస్తున్నారని ఝాన్సీ రాజేందర్రెడ్డి తెలిపారు. జిల్లాలవారీగా పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడంలో ఆయన నాయకత్వం దోహదపడుతోందన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై మహేశ్కుమార్గౌడ్తో వారు చర్చించారు.

# బాంచన్ నీ కాళ్లు మొక్కుతా అన్న చేతులతోటే బంధుకూలు పట్టించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది తాండ్ర సదానందం

**ఓదెల సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక**

నైజం నవాబుల అరాచకాలకు ఎదిరించి బాంచన్ నీ కాళ్ళు మొక్కుతా అన్న చేతులతోటే బంధుకూలు పట్టించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీలను జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పేర్కొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు ఓదెల మండలంలోని సిపిఐ వార్షికోత్సవం మండల కార్యదర్శి కోడం స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరించారు అదేవిధంగా ఎన్నో రోజుల నుండి భారత కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తున్నటువంటి సీనియర్ నాయకులను శాలులతో సన్మానించారు అనంతరం మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వారోత్సవాల సందర్భంగా 11 నుండి 17 తారీకు వరకు జరగనున్న వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటూ ఉన్నామని అదేవిధంగా 17 తేదీ రోజు హైదరాబాదులో పెద్ద ఎత్తున వారోత్సవాల సభ నిర్వహించుకోవడం జరుగుతుందని దీనికి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు అదే విధంగా తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం పోరాటం ఆరోజు నైజాం నవాబులు రజాకార్లు ప్రజలను అనేక ఇబ్బందులను పెట్టి వెట్టి చాకిరి చేయించుకొని వంచించిన పరిస్థితి చూసి రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి ముగ్ధం మహమ్మద్ మొహినో దిన్ లు పెత్తందారులపై పోరాటం చేసినటువంటి పరిస్థితి మరి ఇవాళ తెలంగాణ





సాయుధ పోరాటంలో పాల్గొనని అటువంటివారు అలాంటి పోరాటాలకు పిలుపు ఇవ్వనటువంటివారు దీనిని వక్రీకరిస్తున్నారు. బిజెపి వాళ్లు అంటున్నారు ముస్లింలు హిందువులకు కొట్లాటపెట్టే పరిస్థితి ఉందని. అంటున్నారు తెలంగాణ సాయుధ పోరాటంలో హిందువులతో పాటు ముస్లింలు కూడా నిజాంకు వ్యతిరేకంగా ఉద్యమించి తమ ప్రాణాలను అన్నారు మరి ఆరోజు నైజాం నవాబులు రజాకార్లు ప్రజలను అనేక ఇబ్బందులు పెడుతూ బాంచన్ నీ కాల్మొక్త దొర అన్న తేతుల తోటే బంధుకులు పట్టించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీలని. అన్నారు బిజెపి వాళ్లకు ఒకటే సవాలు మీరు విమోచన అంటున్నాం మేము అంటున్నాం ఆరోజు సెప్టెంబర్ 11న తెలంగాణ రైతు సాహిదా పోరాటానికి అప్పుడు హైదరాబాద్ కి సంబంధించిన 8 జిల్లాలు 1947 స్వతంత్రం వచ్చిన 1948 సెప్టెంబర్ 17వరకు తెలంగాణ ప్రాంతం భారతదేశంలో లేదని హైదరాబాద్ సంస్థనంగా నిజాం నవాబుల ఆధీనంలో ఉందన్నారు 1946 నుండి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో లక్షలాది మంది తెలంగాణ ప్రాంత ప్రజలను సమీకరించి నిజం నవాబులకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలోనే విలీనం చేయాలని ఈ ప్రాంతంలో పేద రైతులు భూమిని ఆక్రమించిన పటేల్ పట్వారి లకు రజాకార్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పార్టీ భారత.కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు 17న హైదరాబాదులో జరిగే భారీ వారోత్సవానికి భారీ ఎత్తున కార్యకర్తలు నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌతం గోవర్ధన్ సిపిఐ మండల పార్టీ కార్యదర్శి కోడం స్వామి మండల సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి వివిధ గ్రామాల కార్యదర్శిలు సూత్రాల స్వామి పల్లెగట్టయ్య సమ్మెట నాగేందర్ తుమ్మ సదయ్య హమాలి కార్మికులు సోమిశెట్టి లింగయ్య బొల్లం శంకరయ్య గరిగంటి శంకర్ అప్పని వీరస్వామి తోపాటు హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**-ఎమ్మెల్యే తెల్లం.చేతుల మీదుగా చెక్కుల పంపిణీ**

**వెంకటాపురం. (నూగురు) సెప్టెంబర్16 తెలంగాణ పత్రిక ::**

వెంకటాపురం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13 చెక్కులను భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు 4,92000 రూపాయలు చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేలాదిమంది పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం





జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ తాటి సరస్వతి. పిఎసిఎస్ చైర్మన్ చిడెం.మోహన్ రావు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్. కాంగ్రెస్ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ధనపనేని వెంకటేశ్వర్లు. యువజన విభాగం అధ్యక్షుడు. చిట్టెం సాయి. ముఖ్య నాయకులు. కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల జర్నలిస్టు ఫోరం జిల్లా కో కన్వీనర్‌గా దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నియామకం



**-ఈనెల 27న యాదాద్రిలో ఫోరం 9వ ఆవిర్భావ వేడుకలు**

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16 నాగార్జునసాగర్ టౌన్:**

తెలంగాణ ఉద్యమకారుల జర్నలిస్టు ఫోరం జిల్లా కో కన్వీనర్‌గా దాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి నియమి తుల య్యారు. ఈ సందర్భంగా బుధవారం నాగార్జున సాగర్ హిల్‌కాల నీలోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కర్ణ బ్రహ్మానందరెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కర్ణ బ్రహ్మానందరెడ్డి దాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. అనంతరం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. తెలం గాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈనెల 27న ఆదివారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సమీపంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహిం చనున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యా ప్తంగా ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన పోరాటాలు, త్యాగాలు వెలకట్టలేనివని వారు కొనియా డారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ఫోరం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా కో కన్వీనర్‌గా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాసరావుతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య, దక్షిణ తెలంగాణ ఇన్‌చార్జి డాక్టర్ తోట నరసింహచారి, రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి కర్ణ బ్రహ్మానందరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌తో పాటు తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ దాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరికొండ మధు, ప్రధాన కార్యదర్శి తలారి యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెంకలి జంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ ముదిరాజ్, కార్యదర్శి చంద్రయ్య, మండలి అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, కార్యదర్శి ఊరే శ్రీనివాస్ , పంతులు రవిబాబు, జిల్లా కార్యదర్శి మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు మంగళగిరి వెంగోజి, ప్రధాన కార్యదర్శి కాటు కృష్ణ, జర్నలిస్టుల ఫోరం ఎలక్ట్రికల్ మీడియా కన్వీనర్ దినేష్ నాయక్, ఉపాధ్యక్షుడు చందు నాయక్, అనుముల మండల అధ్యక్షుడు, వెంకటే శ్వర్లు, నాగార్జునసాగర్ నియోజకవర్గ కన్వీనర్ కోడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్‌లో ఘనంగా గురుపూజోత్సవం

**-ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.. జ్ఞాపికల అందజేత**



**టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16**

టేక్మాల్ మండల కేంద్రంలో గురుపూజోత్సవ వేడుకలను ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి విద్య ఎంతో అవసరమని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, విజ్ఞానాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం ద్వారా వారిలో మరింత ఉత్సాహం కలుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ, నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని సన్మాన గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# అర్ధరాత్రి డీజేలపై పోలీసుల చర్యలు

**-14 మందిని బైండోవర్ చేసిన ఆత్మకూరు పోలీసులు**



**ఆత్మకూరు, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు, ఇతర కార్యక్రమాల సందర్భంగా అర్ధరాత్రి వేళ అధిక శబ్దంతో డీజేలు నిర్వహిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని ఆత్మకూరు సీఐ బాబులాల్ తెలిపారు. డయల్ 112 ద్వారా, అలాగే పోలీస్‌స్టేషన్‌కు నేరుగా వచ్చి స్థానిక ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారని పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ డీజేలు, అధిక శబ్దాల వినియోగంపై ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆత్మకూరు, మల్కపేట, నీరుకుల్ల, కామారం, హౌస్‌బుజుర్గ్, గూడెప్పాడ, పెంచికల్‌పేట్, అక్కంపేట గ్రామాలకు చెందిన 14 మందిని గుర్తించి, భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సెకండ్ క్లాస్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్/ ఆత్మకూరు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ బాబులాల్ తెలిపారు. బైండోవర్ చేసిన వారిలో కడబోయిన రమేష్, మంతుర్తి నాగులు, జగిలపు శివ, జెల్లెల అజయ్, ఉడుత సంతోష్, పెరుమాండ్ల వంశీ, మోట్ల దేవేందర్, నిమ్మల మురళి, వెంపటి శ్రీధర్, ఉప్పునూతుల నాగరాజు, సిద్ధాని రాకేష్, మహమ్మద్ అమీర్ పాషా, దండుగుడి రాకేష్, కడుదుల రాకేష్ ఉన్నారు.

అర్ధరాత్రి అధిక శబ్దంతో డీజేలు నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని, పోలీసుల ఆదేశాలు మరియు నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సీఐ బాబులాల్ సూచించారు.

# తోపుచర్లలో ఎస్ఐఆర్, ఈఆర్ఓ-- 88 ప్రక్రియ పరిశీలించిన తహాశీల్దార్

**తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 16, మిర్యాలగూడ:**



మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మాడుగులపల్లి మండలం తోపుచర్లలో ఎస్ఐఆర్ ఈఆర్ఓ--88 ప్రక్రియలో భాగంగా చేపడుతున్న నోటీసుల హియరింగ్ ప్రక్రియను మాడుగులపల్లి తహాశీల్దార్ పరిశీలి ంచారు. తోపుచర్ల లోని పీఎస్ నంబర్ 16కు సంబంధించిన నోటీసుల హియరింగ్ ప్రక్రియ పనులను తహాశీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భం గా ఆర్ ఐ, జిపిఓ, ఆపరేటర్,బీఎల్ఓ సూపర్‌వైజర్‌లతో కలిసి, తోపుచర్ల గ్రామపం చాయతీ పరిధిలో జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్లకు సంబంధించిన నోటీసుల హియరింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఇంచార్జి మీసాల నాగేందర్, బి ఆర్ యస్ గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం శ్యామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు.